


నేటి దినపత్రిక **సూర్య** ఉత్తరాంధ్ర

www.suryaa.com

మంగళవారం 25-2-2025 పేజీలు 14

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## కాలుష్య రహిత నగరంగా

# విశాఖను తీర్చిదిద్దుదాం..

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి





**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :**

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుటకు ప్రజలందరూ సహకరించాలని, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాను వినియోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ప్రజలు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా జీవీఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపధ్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

# మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి

- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఎండల మల్లికార్జుని సన్నిధి శ్రీ ముఖలింగ శైవ క్షేత్రంలో భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు
- ప్రసాద వితరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**

మహా శివరాత్రి పర్వదినాన సుప్రసిద్ధ శైవ క్షేత్రాలకు తరలి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దేవాదయ,ధర్మాదయ శాఖాధికారులకు ఆదేశించారు. ఈ నెల 26 నిర్వహించే మహా శివరాత్రి మహోత్సవాలకు జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా వేలాదిగా టెక్కలి ఎండల మల్లికార్జున స్వామి దర్శనానికి విచ్చేస్తారని, అలానే మరో ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ ముఖలింగం, ఉమారుద్ర కోటేశ్వర ఆలయానికి (శ్రీకాకుళం నగరం) వస్తారని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల ఏర్పాట్లు, భద్రతా చర్యలు కట్టు దిట్టం చేయాలని అన్నారు. ముఖ్యంగా ఎండ తీవ్రత ను దృష్టిలో ఉంచుకుని తాగు నీరు, మజ్జిగ

మిగతా-2లో

# నర్సీపట్నంలో ఉద్రిక్తత

- వైసీపీ నాయకుడి భవనం కూల్చివేతలో హై డ్రామా
- ఉదయం 7 గంటలకు కూల్చివేత ప్రారంభం....
- హైకోర్టు స్టే ఇవ్వడంతో ఆగిన కూల్చివేత పనులు

మిగతా-2లో



## పోలీసుశాఖకు వెన్నుముఖగా నిలుస్తున్న

# ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులు

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైం , ఫిబ్రవరి24, మేజర్ న్యూస్ :**

ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులకు 14రోజులపాటు నిర్వహించిన పునశ్చరణ తరగతుల (మొబిలైజేషన్) ముగింపు కార్యక్రమంలో భాగంగా పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించిన పరేడ్ కు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధిగా హాజరై, ఆర్మ్ రిజర్వు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ప్రతీ రోజూ ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులు నిర్వహించే వివిధ రకాల విధులను, ఆయుధాల వినియోగంను ఈ మొబిలైజేషను ప్రక్రియలో భాగంగా పునశ్చరణ చేయడం, వాటికి అవసరమైన సాంకేతికతను జోడించడం జరిగిందన్నారు. జిల్లా పోలీసుశాఖలో ఆర్మ్ డ్ రిజర్వు విభాగం ముఖ్యమైనదని, శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుశాఖకు వెన్నుముఖగా నిలుస్తున్నదన్నారు. ఆర్మ్ రిజర్వు పోలీసులు ప్రతీ రోజూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తినే

మిగతా-2లో




## ప్రజాభిప్రాయాలను గౌరవిస్తూ

# ఉత్తమ సేవలందించాలి

### పీజీఆర్ఎస్ పై జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :**

ప్రజల అవసరాలను గుర్తిస్తూ.. అభిప్రాయాలను గౌరవిస్తూ అధికారులు ఉత్తమ సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వచ్చే వినతులకు

మిగతా 2లో



# పీ-4 సర్వేని పక్కాగా చేపట్టాలి

### మార్చి 28లోగా పీపుల్స్ సర్వే పూర్తిచేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



2 లో

## పోలింగు సిబ్బందికి

# రెండవ విడత శిక్షణ



**అనకాపల్లి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :**

పోలింగ్ ప్రక్రియపై పీఓలు, ఏపీఓలు పూర్తి అవగాహన కల్పించుకొని ఎన్నికల విధులను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. ఈ నెల 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికలపై సెక్టారు అధికారులు, ప్రీసీడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రీసీడింగ్ అధికారులు మరియు ఇతర పోలింగు సిబ్బందికి సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు, నిబంధనల మేరకు నడుచుకోవాలని పేర్కొన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఈ ప్రక్రియలో సంయమనం పాటిస్తూ, సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరగనుందని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. పంపిణీ కేంద్రం వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రిని చెక్ లిస్ట్ లో పొందుపరచిన మేరకు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ అనంతరం తమ బృందంతో కలిసి నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, సూచనలను పాటిస్తూ బాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. చిన్న తప్పిదానికి తావు

మిగతా-2లో

## శ్రీరాముని కొలువులో..

# శివరాత్రి జాతర

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:**

పుణ్యక్షేత్రం శివరాత్రి జాతరకు ముస్తాబైంది. ఈ నెల 26వ తేదీ నుంచి మూడురోజుల పాటు జరిగే ఉత్సవాలకు దేవస్థానంలోని క్షేత్రపాలకులైన శ్రీ ఉమాసదాశివస్వామి వారి ఆలయంతో పాటు ప్రధాన ఆలయం శ్రీరామస్వామి వారి ఆలయం సిద్ధమైంది. 26, 27 తేదీల్లో నిరంతరాయంగా భక్తులకు దర్శనాలకు అవకాశం కల్పిస్తారు. 28వ తేదీన

..మిగతా 2లో



## డ్వాక్రా ఉత్పత్తుల విక్రయాలకోసం

# రోడ్డుపక్కన స్టాల్స్

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 24 , మేజర్ న్యూస్ :**

పంటల దిగుబడి పెంచడం, నాణ్యమైన పంటల ఉత్పత్తి, ఉత్పాధకత, సేంద్రీయ సాగును ప్రోత్సహించడం, మార్కెట్ సౌకర్యాలను కల్పించడం, రుణసాయం అందించి ప్రోత్సహించడం కోసం జిల్లాలో రెండు ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లష్టర్లును ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈ క్లష్టర్ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై తమ ఛాంబర్లో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దత్తిరాజేరులోని పోరలి, సరేవలస, టి.బూర్జవలస, గడసాం గ్రామాలను ఒక క్లష్టర్గా, రామభద్రాపురం గ్రామాన్ని ఒక క్లష్టర్గా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. దత్తిరాజేరు క్లష్టర్లో 283 రైతు

మిగతా-2లో



## కూటమి ప్రభుత్వం చేసింది

# శూన్యం

### జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం బ్యూరో , ఫిబ్రవరి24 , మేజర్ న్యూస్ :**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పై నిందలు మోపడం మినహా కూటమి ప్రభుత్వం చేసింది శూన్యమని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. సోమవారం తన క్యాంపు కార్యాలయం సిరిసహస్ర రైజింగ్ ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లో ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు చేయకుండా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పై నెపం నెట్టడంతోనే కూటమి నాయకులు సరిపెట్టారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజాం నియోజకవర్గం పర్యటన కు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చిన తీరు, కూటమి పాలనలో మోసపోయామని యువత లో ఆలోచన వచ్చిందని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలఅమలు చేయలేక కూటమి ప్రజా ప్రతినిదులు గ్రామాల్లో తిరగడానికి భయపడుతున్నారు, తమను ఆదుకునే వారికోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. పది నెలల పాలన లో కూటమి ప్రభుత్వం లక్షా పదివేల కోట్లు అప్పు చేసింది ఈ మొత్తం వేటికి ఖర్చు చేశారు అని ప్రశ్నించారు. ఒక్క సంక్షేమ పథకం అమలు చేయలేదు, పాలన పడకేసింది, సమస్యలపై చర్చించేందుకు కూటమి ప్రజా ప్రతినిదులు జడ్పీ సమావేశాలకు

మిగతా-2లో

## మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని, ఏర్పాట్లలో ఎక్కడా ఏ లోటూ రాకుండా చూడాలని సూచించారు. పోలీసు యంత్రాంగం అప్రమత్తమై భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. స్వామి దర్శనం శీఘ్రంగా జరిగే విధంగా, సులభ రీతిలో జరిగే విధంగా ఏర్పాట్లు చేయడంతో పాటే ప్రసాద వితరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు, రెవెన్యూ ,విద్యుత్, పాటే ఇతర శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి ఈ శివరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. నిన్నమొన్నటి రథసప్తమి వేడుకల స్ఫూర్తిని నింపుకుని యంత్రాంగం పనిచేసి మహా శివరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అయన అందరికీ ముందస్తు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసుశాఖకు వెన్నుముఖగా నిలుస్తున్న ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఆహారం, శారీరక దారుఢ్యంను మెరుగుపర్చుకొనే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరి దృష్టి పోలీసుశాఖపై ఉంటుందని, ప్రజలు నిత్యం పోలీసుల తీరును గమనిస్తుంటారని, పోలీసులు అందరికి మార్గదర్శకంగా నిలిచే విధంగా ప్రవర్తించాలన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ ముఖ్యమని, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ఈ మొబిలైజేషను (పునశ్చరణ) శిక్షణలో విఐపి భద్రత, ఫైరింగు, మాబ్ ఆపరేషను, వ్యక్తిత్వ వికాశం, ఫైనాన్సియల్ మేనేజ్మెంట్, మస్కట్రీ శిక్షణ, అత్యవసర పరిస్థితుల్లో సి.పి.ఆర్. చేయడం, రైట్ గేర్ ఆపరేషను, యోగ వంటి అంశాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చామన్నారు. ఈ పునశ్చరణ తరగతులను విజయవంతంగా పూర్తి చేసిన ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. మొబిలైజేషను ప్రక్రియతో ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు తమ వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొని, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగైన సేవలందించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. డీ మెబిలైజేషను ముగింపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పరేడు ఆర్ఐ (అడ్మిన్) ఎన్.గోపాల నాయుడు పరేడ్ కమాండరుగా వ్యవహించగా, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది పరేడ్ను అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, ఎం.వీరకుమార్, ఆర్ఎస్ఐలు ఎన్. గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, టి.శ్రీనివాసరావు, బి.లక్ష్మణరావు, సూరినాయుడు, ఆర్ఎస్ఐలు బి.సూర్యనారాయణ, ఎ.రామకృష్ణ, కె.వరప్రసాద్, టి.రామారావు, ఎన్.వి.ఆర్. పాత్రుడు, సిహెచ్.మహేష్, పలువురు ఎఆర్ఎస్ఐలు, ఎఆర్ హెచ్ సిలు మరియు ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయాలను గౌరవిస్తూ ఉత్తమ సేవలందించాలి

(మొదటి పేజీ తరువాయి)

సత్వరమే పరిష్కారం చూపుతూ వారికి అండగా నిలవాలని సూచించారు. పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారం, పెండింగ్ దరఖాస్తులు, ఇతర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. శాఖల వారీగా ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి.. ఎలాంటి చర్యలు చేపట్టాలి అనే అంశాలపై ఆరా తీసిన ఆయన అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ప్రతి రోజూ ఓ అరగంట పీజీఆర్ఎస్ కోసం కేటాయించాలని, తద్వారా పరిష్కారంలో నాణ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. ఒక సారి వచ్చిన దరఖాస్తు మళ్లీ రాకుండా అధికారులు జాగ్రత్త వహించాలని, ఫిర్యాదుదారు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా వ్యవహరించాలని సూచించారు. ఆయా శాఖల ద్వారా అందే సేవలను మరింత మెరుగుపరచాలన్నారు. ఎక్కువగా దరఖాస్తులు వచ్చే శాఖలు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన వినతులు వాటిపై ఆయా శాఖలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.

**విశాఖప2029 విజన్ ప్లాన్ పై దృష్టి సారించాలి**

స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ ప్లాన్ లో భాగంగా రూపొందించిన జిల్లా అభివృద్ధి ప్రణాళిక ఏ 2029పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పది ప్రామాణిక సూత్రాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రణాళికలను అమలు పరచాలని చెప్పారు. జిల్లా ప్రణాళిక ఆధారంగా నియోజకవర్గ స్థాయ ప్రణాళికలు రూపొందించి తగిన చర్యలు తీసుకోవాలని, అభివృద్ధికి పెద్దపీట వేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఏడీసీపీ రాజ్ కమల్, జీవీఎంసీ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని కొలువులో.. శివరాత్రి జాతర

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. రామతీర్థంలో ప్రతి ఏటా జరిగే ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒరిస్సా రాష్ట్రం నుంచి సుమారు 5 లక్షల వరకు భక్తులు విచ్చేస్తారు. ఈ మేరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాధారణంగా ఎక్కడైనా శైవక్షేత్రాల్లో మాత్రమే శివరాత్రి జాతర జరుగుతుంది. అయితే వైష్ణవ క్షేత్రమైన రామతీర్థంలో మాత్రం గత కొన్ని శతాబ్దాలుగా జాతర జరుగుతోంది. రాముడే శివుడని, శివుడే రాముడని నమ్మిన భక్తులు ఇక్కడి జాతరకు లక్షల సంఖ్యలో తరలివస్తారు. క్షేత్రపాలకులు ఉమాసదాశివస్వామి వారు కావడం కూడా ఇంత పెద్ద జాతర జరగడానికి మరో కారణం. రాములోరి సన్నిధిలో శ్రీరాముడితో పాటు ఆ మహా శివుడిని దర్శించుకుని, పవిత్రమైన శివరాత్రి నాడు రాత్రంతా భక్తులు జాగరణ చేస్తారు. ఆలయ ప్రాంగణంలో కోలలు ఏర్పాటు చేసుకుని రోజంతా భజనలు చేస్తారు. రామతీర్థంలో ఈ నెల 26వ తేదీ నుంచి మూడురోజుల పాటు జరిగే శివరాత్రి జాతరకు దేవాదాయశాఖ అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తర, తూర్పురాజ గోపురాల ద్వారా భక్తులు దర్శనానికి వెళ్లేందుకు వీలుగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఇప్పటికే నాలుగు లైన్ల బారికేడ్లు నిర్మించారు. అలాగే ఎక్కడికక్కడ డస్ట్ బిన్లు అందుబాటులో ఉంచనున్నారు. రెండ్రోజుల పాటు భక్తులకు పులిహోర, శనగలు ప్రసాదం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భక్తులకు విక్రయించేందుకు లడ్డు ప్రసాదం తయారు చేస్తున్నారు. ఉత్సవ ప్రత్యేకాధికారి ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.

## పోలింగు సిబ్బందికి రెండవ విడత శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా పూర్తి పారదర్శకంగా, ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వర్తించాలని తెలికారు. జిల్లాలో 2885 మంది ఓటర్లు ఉన్నారని, సాయంత్రం నాలుగు గంటల తరువాత వరుసలో గల ఓటర్లకు టోకెను ఇచ్చి ఓటింగు పక్రియ పూర్తిచేయాలని తెలిపారు. పోలింగు కేంద్రంలో సిబ్బందికి అవసరమైన బోజన, వసతి సదుపాయాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నదన్నారు. పోలింగు కేంద్రంలో ప్రిసైడింగు అధికారి ఆదేశాలను సిబ్బంది తప్పని సరిగా పాటించాలని, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఎటువంటి యిబ్బందులు రాకుండా పోలింగు పూర్తిచేయాలని తెలిపారు. పోలింగు అనంతరం బ్యాలెట్ బాక్యులు, సామగ్రిని జాగ్రత్తంగా సీలు చేసి జివియంసి హైస్కూలు నందు ఏర్పాటుచేసిన రిసెప్షనులో జాగ్రత్తగా అందజేయాలని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ట్రైనింగ్ ప్రోగ్రాం అధికారులు డి.పి.ఆర్.సి. జిల్లా కోర్డినేటరు నాగలక్ష్మి, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు పి.జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు ఎస్.వి.ఎస్.ఎస్. నాయుడు, డిప్యూటీ తహాశీల్దారు పి. అరుణ చంద్ర ఎన్నికల నిబంధనలు మరియు పోలింగు విధానం, బ్యాలెట్ బాక్సులు నిర్వహణపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికలు విధులు కేటాయించబడ్డ 12 మంది సెక్టారు అధికారులు, 58 మంది ప్రిసైడింగ్ , సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 76 మంది యితర పోలింగు సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం చేసింది శూన్యం

### జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

(మొదటి పేజీ తరువాయి)

రారు, కనీసం డి ఆర్ సి అయినా పెట్టిఉంటే రైతులు, నిరుద్యోగులు, పించన్లు, సాగునీటి ప్రాజెక్టులు, ముద్దతు ధరలు, నిత్యావసరాల ధరలు, పెండింగ్ పనులు, గిరిజన వర్శిటీ, మెడికల్ కాలేజీ, ఆరోగ్య శ్రీ , ఇతర అంశాలపై చర్చించేందుకు అవకాశం ఉంది, అవేమీ లేకుండా జిల్లా లో ఇద్దరు మంత్రులు ఉన్నా విలేకరుల సమావేశాలకు, విమర్శలకు పరిమితం అయ్యాయని ఎద్దేవా చేశారు. రానున్న వేసవిలో తాగునీటి కోసం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు, జల్ జీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గాల్లో ఎన్ని కుళాయి కనెక్షన్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. పాలన గాడి తప్పింది, హామీల అమలుకు నోచుకోలేదు, ఫీజు రీయింబర్స్మెంట్ పథకం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు, సచివాలయం వ్యవస్థ, ఆర్ బి కె లు నిర్వీర్యం చేశారు.. వాలంటీర్లు ఉంటే ఏ పథకానికి పెట్టు కోవాలి అంటే ప్రజలకు సుపరిపాలన అందేది ఇప్పుడు ఇవేం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. వీటిపై ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వాన్ని నిలదీస్తూ పోరాటం చేస్తామని చెప్పారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పై వచ్చే నెలలో పోరాటం చేస్తామని చెప్పారు. ఈసమావేశంలో పార్టీ నాయకులు కెవి సూర్యనారాయణ రాజు, నెక్కల నాయుడు బాబు, వర్రి నర్సింహమూర్తి పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఉద్రిక్తత

- వైసీపీ నాయకుడి భవనం కూల్చివేతలో హై డ్రామా
- ఉదయం 7 గంటలకు కూల్చివేత ప్రారంభం....
- హైకోర్టు స్టే ఇవ్వడంతో ఆగిన కూల్చివేత పనులు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**

నర్సీపట్నంలో పురపాలక సంఘంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడికి చెందిన భవనం కూల్చివేతకు సంబంధించి సోమవారం తెల్లవారుజాము నుండి ఉద్రిక్త పరిస్థితుల్లో... హైడ్రామా చోటు చేసుకుంది. నర్సీపట్నంలో ఏం జరుగుతుందో నని ప్రజలు ఆందోళన చెందారు. కర్రీ శ్రీనివాసరావు కు సంబంధించి బిల్డింగ్ ఇరిగేషన్ స్థలంలో అక్రమ కట్టడం నిర్మించారని అధికారులు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఆదేశాలతో నర్సీపట్నం తాసిల్దార్ రామారావు ఆధ్వర్యంలో, పోలీసుల బందోబస్తు మధ్య భవనం కూల్చివేతకు రంగం సిద్ధం చేశారు. ఉదయం 7 గంటలకు కూల్చివేత పనులను ప్రారంభించారు. వైసిపి నాయకులు ఎలాగైనా సరే భవనం కూల్చివేత ఆపివేయాలని నిర్ణయించుకొని హైకోర్టు నుంచి స్టే ఆర్డర్ తీసుకువచ్చారు ఉదయం 10:45 గంటలకు కూల్చివేత పనులు నిలిపివేయమని హైకోర్టు స్టే ఆర్డర్ ఇవ్వడంతో. ఈ విషయాన్ని నర్సీపట్నం తాసిల్దార్ రామారావు వెల్లడించారు. హైకోర్టు ఆదేశాల మేరకు కూల్చివేత పనులు నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు. అంతకుముందు భవనం కూల్చివేత సమయంలో రెవెన్యూ, పోలీస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య హైడ్రామా నడిచింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అయ్యరక కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు కు చెందిన భవనం కూల్చి వేతకు పెద్ద సంఖ్యలో పోలీస్ బలగాలు, రెవెన్యూ సిబ్బంది తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరికి ఎదురు నిలబడ్డారు. ఏం జరుగుతుందోనని ఉత్కంఠతో, ఉద్రిక్తత చోటుచేసుకుంది. భవనం కూల్చివేతకు మార్కింగ్ ఇవ్వడం కోసం వచ్చిన నర్సీపట్నం తాసిల్దార్ రామారావుతో, మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడారు. నోటీసులో రెండు రోజులు గడువు ఇచ్చారు కాబట్టి భవనాన్ని యజమానే పడగొట్టుకుంటారని దీనికి సహకరించాలని కోరారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని, కోర్టు ఆదేశాలు మేరకు భవనాన్ని కూల్చివేస్తామని తాసిల్దార్ రామారావు చెప్పారు. ఆ వెంటనే కూల్చివేత పనులు ప్రారంభించారు. భవనం లోపల ఉన్న ఫర్నిచర్ ను రెవెన్యూ సిబ్బంది బయటకు తీస్తుండగా భవన యజమాని, వైఎస్ఆర్ పార్టీ నాయకులు అడ్డుపడ్డారు. పోలీసుల సహకారంతో సామాగ్రిని బయట పడేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ విలేకరులతో మాట్లాడుతూ, స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో ఉండి ఫోన్ ద్వారా ఇక్కడ బిల్డింగ్ కూల్చివేతకు ఆదేశాలు ఇస్తున్నారని ఆరోపించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు చిల్లర చేష్టలు చేస్తున్నారని దుయ్య బట్టారు. కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే అధికారం ఇచ్చారని, 50 సంవత్సరాలు పాటు మేమే ఉంటాం అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. మళ్లీ మేమే అధికారంలోకి వస్తామని మేము వచ్చిన తర్వాత మీ సంగతి తేలుస్తామని హెచ్చరిం చారు. నర్సీపట్నంలో అక్రమ కట్టడాలన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగాయని, ఇవేమీ కొత్తగా చేసిన నిర్మాణాలు కాదని అన్నారు. అధికారంలోకి వచ్చిన పార్టీ, తమ రాజకీయ ప్రత్యర్థుల ఇళ్లను పడగొట్టుకుంటూ పోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికే నర్సీపట్నంలో ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఇల్లు పడగొట్టారని, ఇప్పుడు . ఇలా రాజకీయ ప్రత్యర్థుల ఇల్లు కూల్చివేసే విధానం వల్ల ప్రజలకే నష్టం జరుగుతుందని, స్పీకర్ అయ్యన్న ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. అయ్యరక కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ కర్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇదంతా స్పీకర్ తనపై రాజకీయ కక్షతో చేస్తున్నారని ఆరోపించారు. నేనే భవనాన్ని తొలగిస్తానని చెప్పినా, స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఒత్తిళ్లకు లొంగిపోయిన అధికారులు గడువు కూడా ఇవ్వకుండా తన భవనాన్ని కూల్చివేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేక తన ఆస్తులను విధ్వంసం చేస్తున్నారని అన్నారు. ఈరోజు అమరావతిలో అసెంబ్లీ నడపాల్సిన స్పీకర్, అక్కడి నుంచి ఇక్కడికి ఫోన్ ద్వారా ఆదేశాలు ఇస్తూ, తనపై కక్ష సాధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవనం కూల్చివేత సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా నర్సీపట్నం టౌన్ సీఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతి, నర్సీ పట్నం పోలీస్ సర్కిల్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్లు, పెద్ద సంఖ్యలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని విఆర్వోలు, ఆర్.ఐ.లు, సర్వేయర్లు తాసిల్దార్లు కూల్చివేత పనులను పర్యవేక్షించారు

## డ్వాక్రా ఉత్పత్తుల విక్రయాల కోసం రోడ్డుపక్కన స్టాల్స్

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలు, రామభద్రాపురం క్లస్టర్లో 290 కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. మూడేళ్లపాటు అమలయ్యే ఈ కార్యక్రమంలో భాగంగా, ఎంపిక చేసిన గ్రామాల్లో సుమారు రూ.40లక్షల వ్యయంతో రైతులకు మౌలి సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాలు, రుణ సహాయాన్ని అందించేందుకు వ్యవసాయ, అనుబంధ శాఖల వారీగా సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. గ్రామాల వారీగా రైతులు, ఉద్యాన రైతులు, మత్స్యకారులు, పశు పెంపకం దార్లతో సమావేశాలను నిర్వహించి, వారి అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. గ్రామాల్లో వీరికి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఎఫ్పిఓల ద్వారా కలెక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వయం శక్తి సంఘాల ఉత్పత్తులను విక్రయించేందుకు ఎస్హెచ్జిల చేత రోడ్డు ప్రక్కన కంటైనర్లద్వారా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో 20 కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కేంద్రాల్లో సుమారు 1200 రకాల మహిళా సంఘాల ఉత్పత్తులతో పాటు టీ, కాఫీ లాంటి పానీయాలను కూడా విక్రయించాలని సూచించారు. ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా, విక్రయాలు జరగడానికి ఆస్కారం ఉన్న ప్రాంతాలను మాత్రమే గుర్తించాలని చెప్పారు. జాతీయ రహదారులు, పర్యాటక ప్రదేశాల్లో వీటిని ఏర్పాటు చేయడం ద్వారా మంచి విక్రయాలు జరిగే అవకాశం ఉందని, రెండు రోజుల్లో ఈ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ వైవి రమణ, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, ఆర్ అండ్బి ఎస్ఈ కాంతిమతి, జాతీయ రహదారులు, వ్యవసాశాఖ, మత్స్యశాఖ, డిఆర్డిఏ అధికారులు పాల్గొన్నారు.

# పీ-4 సర్వేని పక్కాగా చేపట్టాలి

## మార్చి 28లోగా పీపుల్స్ సర్వే పూర్తిచేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :**

జిల్లాలో పీ-4 విధానంపై ( పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట్నర్ షిప్ ) సర్వేను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. మార్చి 8 నుంచి 28వ తేదీ వరకు సర్వే చేయాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల 65 వేల గృహాలు ఉన్నాయని, వ్యవధి తక్కువగా ఉన్నందున ప్రణాళికబద్దంగా సర్వే పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం (పి -4)తో ప్రతి ఇంటికి అభివృద్ధిపై జరిగే సర్వేపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి-4 విధానం ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20శాతం మంది నిరుపేదలను గుర్తించాల్సి ఉందని తెలిపారు. దీనిపై మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు,ఎంపిడిఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించి,ప్రభుత్వం సూచించిన ప్రమాణాల మేరకు సర్వే చేపట్టి వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇళ్లు పేదరికాన్ని అధిగమించి, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని అమలుచేస్తుందని అన్నారు. ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానం అవలంభించనుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని అనుసంధానం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించాలి**

పౌర సేవలు అందించేందుకు దేశంలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టిందని కలెక్టర్ తెలిపారు. దీనికోసం అధికారిక వాట్సాప్ నెం. 9552300009 ను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ మొబైల్ నెంబర్ ద్వారా పౌర సేవలు పొందవచ్చన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి మండల,సచివాలయాల్లో వాట్సాప్ ద్వారా పొందే సేవలపై బోర్డులను ఏర్పాటుచేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి ధర్మచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎస్.మన్మథ రావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, నోడల్ అధికారి డా. ఎం.వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి. కరుణాకర్, జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎస్.తిరుపతి నాయుడు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఒ.ప్రభాకరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు అందాలంటే భూ ఆధార్ కార్డు తప్పనిసరి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పథకాలు అందా లంటే రైతులు విధిగా ఈపోర్టర్ లో వివరాలను రైతులు నమోదు చేసుకోవాల్సి ఉందని మండల వ్యవ సాయ శాఖ అధికారి రేగిడి విజయ భారతి వెల్లడించారు. మండల పరిధి లోని గొట్టివలస గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో సోమవారం ఈపోర్ట్ ర్ లో రైతులు రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియను ఏవో విజయభారతి పరిశీలించారు. ఈసందర్భంగా రైతు సేవా కేంద్రం వ్యవసాయ శాఖ సిబ్బం దికి తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం ఏవో విజయభారతి మాట్లాడుతూ రైతుల కు భూ ఆధార్ కార్డు తప్పనిసరి అని సూచించారు. భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు భూఆధార్ నె%శీ%బర్ పొందాలన్నారు. ప్రతి రైతుకు గుర్తింపు నంబర్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. భూఆధార్ కు సంబంధిం చి నమోదు కోసం రైతులు వన్ బి, ఆధార్ లింక్ అయిన ఫోనుతో గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. భూ ఆధార్ నంబర్ ఉంటేనే అన్నదాత సుఖీభవ పథకం, రాయితీపై విత్త నాలు, తదితర పథకాలు అందుతా యని ఏఓ విజయభారతి స్పష్టం చేశారు

# 32వ రోజుకు చేరుకున్న దీక్ష



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:-**

ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయానికి భూములిచ్చిన బాధిత గిరిజనులు చేపట్టిన ఆందోళన దీక్ష 31వ రోజుకు చేరుకుంది. బాధిత గిరిజనులు డొంబు, రాంచందర్ మాట్లాడుతూ భూములిచ్చిన బాధితులకు ఉపాధి కల్పిస్తామని సంబంధిత అధికారుల లిఖిత పూర్వకంగా హామినిచ్చి ఉన్నారన్నారు. ఏడేళ్లుగా ఉపాధి కల్పించాలని వేడుకుంటున్న, లోపాయికారికంగా వేరే వాళ్లకు ఉపాధి కల్పించడంలో అంతర్యం ఏంటనివారు ప్రశ్నించారు. ఇప్పటికైన ఉపాధి కల్పించి ఆదుకోవాలని, లేనిపక్షంలో భవనాలను స్వాధీనం చేసుకుంటామని వారు హెచ్చరించారు.

## ప్రతి ఒక్క విద్యార్థిపై అధ్యాపకులు

# ప్రత్యేక దృష్టి సారించాలి...

**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో శతశాతం ఫలితాలే లక్ష్యం:**

**జిల్లా కోఆర్డినేటర్ రూపవతి .**



**సీతానగరం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ :**

డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో ఈఏడాది మార్చిలో జరగనున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో రెండు జిల్లాల్లోనూ శతశాతంఫలితాలే లక్ష్యముగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు కష్టపడి పనిచేస్తున్నారని ఉమ్మడి జిల్లాల సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల కోఆర్డినేటర్ ఎస్ రూపవతితెలిపారు. సోమవారంనాడు పార్వతీపురం మన్యం జిల్లాలో మండలంలోని జోగంపేట సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు.పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి మంచి ఫలితాలు సాధించాలని కోరారు .జిల్లాలోని ఈఏడాది పదోతరగతి పరీక్షలకు 360 మంది, ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 287 మంది, రెండో సంవత్సరం పరీక్షలకు 223 మంది విద్యార్థులు హాజరుకానున్నారని చెప్పారు. గురుకులాల్లో అన్నివిద్యాసంస్థల్లో ప్రణాళిక బద్ధంగా విద్యను చెప్పడంతో పాటు మంచిఫలితాలు సాధించేందుకు కృషిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు కూడా చక్కగా చదువుతున్నారని చెప్పారు. జోగంపేట పాఠశాలలో వంటసాలను, వంటలను,మైదానాన్ని, తరగతులను, విద్యార్థులు ప్రదర్శనలను ఆమె పరిశీలించారు. పాఠశాల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం నుండి జిల్లాలోని అన్ని గురుకులాల్లో చికెన్ పెట్టాలని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. బర్డ్ ఫ్లూ కారణంగా నిలిపివేసి తిరిగి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జే వి ఎస్ మధు, సీనియర్ లెక్చరర్ ఈశ్వరరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ గా రఘువర్మ ని గెలిపించాలి: టీడీపీ

**చీపురుపల్లి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:**



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ను గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం అభ్యర్థి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతోపాటు మరింత విద్యా ప్రగతిని సాధించుట కొరకు మొదటి ప్రాధాన్యత ఓటును పాకలపాటికి వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాలలను, తెలుగుదేశం పార్టీ, జనసేన శ్రేణులు సందర్శించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, రామచంద్రుడు, రౌతు నారాయణరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి విసనగిరి శ్రీనివాసరావు, మహిళా ప్రతినిధులు ఆరతి సాహు, సబ్బి సోనియా, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు



**చీపురుపల్లి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:**

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీల ఆదాయాన్ని సోమవారం ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. అమ్మవారి ఆదాయం రూ. 2,29,121 వచ్చినట్టు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఏడాది జనవరి 3 నుండి ఫిబ్రవరి 24 వరకు భక్తుల ద్వారా హుండీలో వేసిన ఆదాయాన్ని ఆలయ ప్రాంగణంలో లెక్కించడం జరిగిందన్నారు. శ్రీ కోటమ్మ అమ్మవారి గ్రూపు దేవాలయంలు కొట్టాం వారి సమక్షంలో హుండీలను తెరిచారు. హుండీల ఆదాయం లెక్కింపు గ్రామ పెద్దలు, కానిస్టేబుల్ ఎం సరస్వతి, ఆలయ సిబ్బంది సమక్షంలో లెక్కించడం జరిగిందని తెలిపారు.

# ఉపాధి హామీ పథకంలో నీటి కుంతలు



**చీపురుపల్లి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:**

ఉపాధి హామీ పథకంలో ప్రతి పంచాయతీలో నీటి కుంతల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని ఉపాధి హామీ ఎపిఓ ఆదిబాబు అన్నారు. మండలంలోని చిన్ననడిపల్లి, పెదనడిపల్లి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 10 ఫారం ఫండ్స్ నీటి కుంతలను ఉపాధి హామీ పథకంలో ఏర్పాటు చేయనున్న మన్నారు. మండలం మొత్తం మీద 190 నీటి గుంతలను తవ్వించడం లక్ష్యంగా తీసుకున్నామనిచెప్పారు. దీని ద్వారా రానున్న వర్షాకాలంలో వర్షపు నీరు వృధా కాకుండా నీటి కుంతల వద్ద నిల్వ ఉండడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుదలకు ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ వేతనదారులకు కూడా రోజువారీ వేతనం లాభసాటిగా లభిస్తుందని ఆయన వివరించారు. రెండు పూటలా పనిచేసిన ఉపాధి హామీ కార్డుదారులు సుమారు రూ.300 వరకు కూలీ సంపాదించ వచ్చున్నారు.

# నేత్ర సంరక్షణ చాల ప్రాధాన్యం.

**కంటి చూపు పై శ్రద్ధ అవసరం. - లిజిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి లి.**

**పోలీసు సిబ్బందికి ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహణ.**



**శ్రీకాకుళం,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**

పోలీసు సిబ్బందికి కంటి చూపు చాల ముఖ్యమని, కంటి ఆరోగ్యం పై శ్రద్ధ వహించి,క్రమ తప్పకుండా పరీక్షించుకుంటుండాలని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు.పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా శ్రీ పుష్పగిరి కంటి ఆసుపత్రి (విజయనగరం )వారి సౌజన్యం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న పలువురు పోలీసు కానిస్టేబుల్ తో పాటు, జిల్లా కేంద్రంగా జిల్లా పోలీసు కార్యాలయం,డిసిఆర్బి,ఎస్బి ఇతర విభాగాల మినిస్ట్రియల్,పోలీసు సిబ్బందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ప్రారంభించిన, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మానవ శరీరంలో కళ్ళు అనే అవయవాలు చాలా ప్రధానమైనవి అని అలాంటి నేత్రాలను మనం ఎప్పుడు పరిరక్షించుకుని బాధ్యత మనపై ఉందని సూచించి నిర్లక్ష్యం వహించకుండా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.కంటి చూపు బాగుంటే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చు అని తెలిపి మానవ నేత్రాలు ఆవశ్యకత గురించి వివరించి, పోలీసు సిబ్బంది అందరికీ ఉచిత కంటి పరీక్షలు చేయడానికి ముందుకు వచ్చిన శ్రీ పుష్పగిరి కంటి ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్యులు కు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం జరిగిన వైద్య పరీక్ష శిబిరంలో సుమారు 175 మంది పోలీస్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ,సైబర్ సెల్ సీఐ శ్రీనివాస్,సి.ఎస్.ఆర్ మేనేజర్ రమా దేవి,వైద్యలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి విజయం కోసం

**జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం**

**అనకాపల్లి ప్రతినిధి ,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి రఘువర్మ గెలుపు కోసం అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మరియు అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ ఆదేశాలు తో సోమవారం రాత్రి అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు సమావేశం నిర్వహించామని ఆ పార్టీ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో కూటమి పార్టీలు మద్దతిస్తున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కి సీరియల్ నెం.7 పై తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిచాలని కోరుతూ రేపు అనకాపల్లి పట్టణం,అనకాపల్లి మండలం మరియు కశింకోట మండలాల్లో వివిధ కాలేజీలు మరియు పాఠశాలల్లో చేపట్టనున్న ప్రచారం కార్యక్రమం లో ఉదయం 10గంటలు నుండి జనసేన శ్రేణులు అందరూ ప్రచార కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 26వ తేదీన గ్రామాల్లో మరియు వార్డుల్లో గల నాయకులు తమ ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయులను కలుసుకుని ప్రచారం చేయవలసిందిగా తెలిపారు. అలాగే 27వ తేదీన పోలింగ్ రోజున నాయకులు అందరూ పోలింగ్ బూత్ ల వద్ద ఉండి పోలింగ్ ని విజయవంతం గా జరిపించాలని కోరారు.



# చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పరిశీలన.

**పాయకరావుపేట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్.**

మండలంలోని రాజవరం,కేశవరం గ్రామాల్లో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సోమవారం మండల విస్తరణ అధికారి సిహెచ్ చంద్రశేఖర్ రావు పరిశీలించారు.వెర్మి తయారుచేసి సంపద సృష్టించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేంద్రాల చుట్టూ మెస్ ను ఏర్పాటు చేయాలని ఇంటి పన్నులు వసూలు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కేసత్యనారాయణ,వీర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద తయాక్రేంద్రాల నిర్వహణపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం......



**సీతానగరం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్....**

స్వచాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్ కమిషనరు ఆదేశాల మేరకు మన్యం జిల్లాలోని పంచాయతీ విస్తరణాధికారులకు, సీతానగరం మండల పంచాయతీ కార్యదర్శులకు చెత్త నుండి సంపద తయా్రై కేంద్రాల నిర్వహణపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం పెదభోగిలి ఎస్ డబ్ల్యూ పి సి కేంద్రంలో మన్యం జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 పంచాయతీ రాజ్ చట్టంలో పంచాయతీలకు దఖలుపడిన అధికారాల ప్రాప్తికి పారిశుధ్య నిర్వహన పూర్తిస్థాయిలో గ్రామాలలో చేపట్టుటకు విస్తరణాధికారులకు కార్యదర్శులకు తెలియచేసారు. తడి చెత్త పొడి చెత్త గ్రామంలోని ప్రజలు ఇంటివద్దనే వేరు చేసి ఇచ్చే విధంగా దానిని క్లాప్ మిత్రాలు ఎస్ డబ్ల్యూ పి సి కేంద్రాలకు చెర వేసి తడి చెత్తనుండి వర్మీ కంపోస్ట్ తయారు చేయడం గురించి ప్రత్యక్షంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి నాగభూషణం, జిల్లాలోని విస్తరణాధికారులు, పెదభోగిలి ఇంచార్జి కార్యనిర్వాహనాధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా శిక్షణ కేంద్రం నుండి భీమయ్య మొదలైన వారు హాజరయ్యారు.

# శ్రీ జ్ఞానజ్యోతి లో సైన్స్ ఎక్స్పో

**- విద్యార్థులలో సృజనాత్మక శక్తి పెరుగుతుంది : డాక్టర్ మెండ నందిని.**





**నరసన్నపేట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:**

పట్టణంలోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ డే వారోత్సవాల సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలోయూకేజీ నుండి 5వ తరగతి వరకు సైన్స్ ఎక్స్పో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన ఎక్స్పరిమెంట్స్ తల్లిదండ్రులకు ఎంతగానో ఆకర్షించాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ మెండ. నందిని, విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలు చూసి ప్రతిభను ప్రశంసించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని మేధాశక్తి బయట పడుతుందని, సృజనాత్మకత వెలికి తీయడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసిస్తూ, శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ఎక్స్పో పట్ల ఆనందాన్ని వ్యక్తపరిచారు. చిన్ననాటి నుండి విద్యార్థులకు సైన్స్ ప్రత్యేకతను తెలియజేసే కార్యక్రమాల నిర్వహణ ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ వెలమల భాస్కరరావు , బోర రామారావు ,తర్ర సత్యనారాయణ , పాగోటీ లక్ష్మీ ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న వారిని గెలిపించాలి






**నెల్లిమర్ల, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న రఘువర్మకి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు కోరారు. నెల్లిమర్ల మండల కేంద్రంలోని జ్యోతిబాపూలె బిసి మహిళల గురుకుల పాఠశాల, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి కృషిచేస్తుందని చెప్పారు. నిత్యం సమస్యలపై పోరాడే రఘువర్మని మళ్లీ శాసన మండలికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఏపీటీఎఫ్ వెంకటేశ్వరరావు, నాయకులు బొంతు రమణ, కాళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

## చింతపండు ధరను 60 రూపాయలకు కొనుగోలు చేయాలి.

### -ఆదివాసి గిరిజన సంఘం జీసిసి ఎదుట ధర్నా.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 24, (మేజర్ న్యూస్).**

అటవీ పలసాయాల్లో భాగంగా గిరిజనులు సేకరిస్తున్న చింతపండు ధర కేజీ రూ. 60 లుగా ప్రకటించి గిరిజన సహకార సంస్థ (జిసిసి )యే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ గుమ్మలక్ష్మీపురం జిసిసి బ్రాంచ్ కార్యాలయం ఎదుట ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం గిరిజనులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్వతీపురం మన్యం జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోలక అవినాష్ మాట్లాడుతూ, కొండ చీపుర్లు కిలో రూ.80 లకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు అటవీ ఫలాలు సేకరించి అమ్ముతున్నటువంటి పరిస్థితి గతం నుండి ఉందని, అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిసిసి అభివృద్ధి కోసం డబ్బులనేది కేటాయించడం లేదన్నారు. కాబట్టి మొట్టమొదటిగా రాష్ట్రంలో ఉండేటటువంటి జిసిసిలు అభివృద్ధి కావడానికి వెయ్యి కోట్లు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే అటవీ పలసయాలు సేకరిస్తున్నప్పుడు గిరిజనులు చింత చెట్లు పైన ఎక్కి సేకరిస్తున్న క్రమంలో గిరిజనులు ప్రతి ఏడాది చనిపోతున్న పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐటిడిఎ సహకారం అనేది ఏ రకంగా కనిపించడం లేదన్నారు. అలాగే శ్రమకు తగ్గ ఫలితం కూడా రావడం లేదని పేర్కొన్నారు. అటవీ పలసాయాల్లో భాగంగా భాగంగా నల్లజీడి, నల్లమామిడి, చింతపండు, కొండ చీపురులు ఈ అటవీ సేకరణ సేకరణ జిసిసి నుంచి పూర్తిగా కొనుగోలు జరగడం లేదన్నారు. ఒకవేళ కొనుగోలు చేస్తున్న నామమాత్రంగానే కొంటున్నారని అన్నారు. ఈ ఏడాది చింతపండు దిగుబడి బాగా తగ్గుముఖం పట్టిందని, కానీ బయట మార్కెట్లో దళారీలు గిరిజనులు తెస్తున్న చింతపండును తక్కువ ధరకే కొనడం జరుగుతుందని అన్నారు. జిసిసి ఈ ప్రాంతంలో తాడికొండ, కేదారి పురం, దేరువాడ, నీలకంఠాపురం, మొండెంఖల్ ప్రాంతాల్లో జిసిసి చింతపండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి జిసిసి కొనుగోలు లక్ష్యాలకు అనుగుణంగా సేకరణ జరగడం లేదన్నారు. ప్రతి ఏడాది కూడా 20,000 క్వింటాలు జిసిసి కొనుగోలు చేస్తామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ కేవలం పది వేలు,ఐదు వేలు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఒడిశా రాష్ట్రము నుంచి చింతపండు వస్తుంది కాబట్టి మేం కొనుగోలు చేయలేకపోతున్నామని జిసిసి అధికారులు చెబుతున్నారని అన్నారు. ఇది పచ్చి మోసం, అబద్ధమని పేర్కొన్నారు. గిరిజనులు సేకరిస్తున్న చింతపండుకు రూ. 60 లు ధర ప్రకటించాలి, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు ప్రతి ఏడాది ప్రభుత్వానికి విన్నవిస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. అటవీ ఉత్పత్తుల సేకరణ జరుగుతున్నప్పుడు, అటవీ హక్కుల చట్టం అమలులో ఉన్నప్పుడు గిరిజనులు అటవీ ఉత్పత్తులను అమ్మకానికి తీసుకువస్తే ఫారెస్ట్ అధికారులు వేధింపులు, భయభ్రాంతులకు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం వీటన్నిటిని నిర్మూలించాలని, శ్రమక తగ్గ ఫలితం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కోశాధికారి మండంగి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, సిఐటియు మండల కార్యదర్శి కే. గౌరీశ్వరరావు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు అడ్డు మహేశ్వరరావు, ఎం. సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

## పాకలపాటి రఘువర్మను గెలిపించాలని ప్రచారం

### -కూటమి నాయకులు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజా న సూర్యచంద్ర అడిగేర్ల అప్పలనాయుడు



**గొలుగొండ మండలం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలం ఏ ఎల్ పురం పంచాయతీలో హైస్కూల్లోకూటమి ప్రభుత్వంతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. సోమవారం గొలుగొండ మండలం ఏఎల్ పురం హైస్కూల్లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కూటమి పార్టీలు మద్దతిస్తున్న పాకలపాటి రఘువర్మకు మద్దతు ఇవ్వాలని కూటమి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పాకలపాటి రఘువర్మ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృతనిశ్చయంతో పని చేస్తుందని చెప్పారు. జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి కొణిదెల సవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తాము పాకలపాటి రఘువర్మకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 623ఓట్లు ఉన్నాయని, 623 ఓట్లు పాకలపాటి రఘువర్మకు పడేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నర్సీపట్నం నియోజకవర్గ అబ్జర్వర్ గొల్లంగి ఆనందబాబుతో పాటు గొలుగొండ మండల టీడీపీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, గొలుగొండ మాజీ జెడ్పీటీసి చిటికెల తారకవేణుగోపాల్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్బాబు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, మండల నాయకులు వాసం వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం విజయవిహారం రమణ మూర్తి రాక




**పార్వతీపురం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :**

జాతీయ స్థాయిలో పేరుందిన జై భారత్ ప్రధాన కార్యదర్శి పార్వతీపురం మన్యం జిల్లా కు మంగళవారం రానున్నారు. పార్వతీపురం నందు బెలగాం లో వున్న గిరిజన సామాజిక భవన్ లో జరగనున్న జై భారత్ జిల్లా సమావేశం నకు ముఖ్య అతిథిగావచ్చిప్రసంగించబోతున్నారు.భావితరాలకు దేశ భక్తిని.. ఆధ్యాత్మికత విలువల్ని...సామాజికంగా..సామాజిక బాధ్యత తో యువతను సన్మార్గం లో నడవడానికి ..ఆరోగ్యాన్ని పెంపొందించుకొంటూ.. ఋధిజ్ఞాని విలువలతో కూడిన పద్ధతులు ను అవలంబిస్తూ.జీవనవిధానం.. మతసామరస్యానికి .. మతోన్మాద అంతానికి తీవ్రంగా కృషి చేస్తున్న జై భారత్ సంస్థ ప్రతినిధులు సమవేశంనకు... పార్వతీపురం మన్యం జిల్లా కు ప్రత్యేకించి వస్తున్నారు... మంగళవారం ఉదయం 10 గంటలునుండి గిరిజన సామాజిక భవన్ సమావేశం మొదలు అవుతుంది.. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే... ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జై భారత్ జాతీయ సభ్యులు గంటా రామకృష్ణ. జైహెు నాయకురాలు చంద్రమ, రెడ్డి కృష్ణ, వికాస్,తదితరులు పాల్గొంటారు.

## రఘువర్మను అత్యధిక మెజారిటీతో గెలిపించండి




**పార్వతీపురం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :**

84 శాసనమండలి సమావేశాలకు వంద శాతం హాజరైన పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్తూ సోమవారం ఆయన తెదేపా నాయకులకు అభ్యర్థి గెలుపుపై దిశ, నిర్దేశం చేశారు. 128 ఉత్తర్వులతో రాష్ట్ర వ్యాప్తంగా 500 పాఠశాలలను మూత పడకుండా చేసే ప్రక్రియకు రఘు వర్మ కృషి చేశారన్నారు. తనకు వచ్చిన ఎంఎల్సీ జీతంలో 50 శాతం ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ ప్లాంట్లు పంపిణీ చేసిన ఘనత రఘువర్మకే దక్కిందన్నారు.

## కూటమి అభ్యర్థి రఘువర్మకు పి.టి.ఎల్.యు మద్దతు



**నరసన్నపేట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ :**

ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్న పాకలపాటి రఘువర్మకి ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ పక్షాన సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గంగు మన్మధరావు తెలిపారు. ఈ మేరకు కేంద్ర విమానయాన పౌర శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కి,శ్రీకాకుళం ఎం.ఎల్.ఎ గొండు శంకర్ కి మరియు టీచర్స్ ఎం.ఎల్.సి రఘువర్మ కి మర్యాద కలిసి లిఖిత పూర్వకంగా సంపూర్ణ మద్దతు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పి.టి.ఎల్ యు శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు రాగోలు నాగశివ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాయికర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధుల నిర్వహించే సిబ్బందికి సోమవారం రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలకు గాను పీవో, ఏపీవో, ఓపీవోలను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ నిర్ణయం తీసుకున్నారు. కలెక్టరేట్ లోని ఎన్.ఐ.సి. కేంద్రం నుంచి ఆన్లైన్ ప్రక్రియ ద్వారా 13 పీవోలను, 13 ఏపీవోలను, 26 మంది ఓపీవోలను కేటాయించారు. అదనంగా 20 శాతం అనగా మరొక 10 మంది సిబ్బందిని కూడా కేటాయిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. విధులు కేటాయించిన వారందరికీ అధికారి పత్రాలను అందజేశారు. తర్వాత జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, శిక్షణ నోడల్ అధికారి సుధాసాగర్ ఆధ్వర్యంలో పీవో, ఏపీవో, ఓపీవోలకు శిక్షణ అందజేశారు.

## జీవీఎంసీ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి..

### -ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కాంట్రాక్టర్ల వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ చైర్మన్.రొంగలి జగన్నాథం




**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :**

విశాఖ జీవీఎంసీ మున్సిపల్ కాంట్రాక్టర్ల సమస్యలు, ఇతర ముఖ్య అంశాలు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం డాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశములో భాగంగాఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కాంట్రాక్టర్ల వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీఎంసీ కాంట్రాక్టర్ ల అసోసియేషన్ చైర్మన్.రొంగళి జగన్నాథం, జీవీఎంసీ కాంట్రాక్టర్లు తమ సమస్యలను మీడియాకు తెలిపారు ఇప్పటివరకు జీవీఎంసీ కాంట్రాక్టర్లకు 400 కోట్లకు రూపాయలుగా పైగా బకాయిలు జీవీఎంసీ పడ్డరని తద్వారా జీవీఎంసీ కాంటాక్టర్ల కుటుంబాలు ఎంతో ఆవేదన చెందుతున్నారని, ఈ నేపథ్యంలో వారు రోడ్డున పడ్డారని కనుక తక్షణమే జివిఎంసి మేయర్ గొలగని హరి వెంకట కుమారి తక్షణమే స్పందించాలని అన్నారు. ఇటీవల కాలంలో గత రెండు రోజుల క్రితం జీవీఎంసీ కాంట్రాక్టర్లు వారి కుటుంబాలతో కలిసి తమ ఆవేదన కూడా అధికారులకు వెళ్లబుచ్చారని అన్నారు కార్యక్రమంలో జీవీఎంసీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు

## రైతు భూమిని సమగ్ర సర్వేచేయాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**

రైతు భూమిని పూర్తి స్థాయిలో సర్వే చేయాలని ఆర్డీఓ దాట్ల కీర్తి అధికారులను ఆదేశించారు. మండలంలోని చనమల్లుపేట గ్రామానికి చెందిన చనమల్లు అబద్దం ఆత్మహత్యయత్నం ఘటనపై కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీఓ దాట్ల కీర్తి సోమవారం విచారణ చేపట్టారు. రైతు సాగుచేస్తున్న భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టా రైతుల నుంచి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సదరు రైతుకి సూచించారు. రిజిస్ట్రేషన్ కి పట్టా రైతులు సహకరించాలని చెప్పారు. ముందుగా రైతు భూమిని సమగ్ర సర్వే చేసి ఫీల్డ్ లో ఉన్న డేటాని తీస్తారని, వారితో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు.%ఎ% అంతవరకూ సమన్వయంతో ఉండాలని, ప్రాణం పోతే తిరిగిరాదని రైతు అబద్దంనకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుదర్శనరావు, మండల సర్వేయర్ దివ్య మానస, ఆర్ఐ వేణుగోపాల్, విఆర్ఓ రెడ్డి గోవింద పాల్గొన్నారు.

## పీడీఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలి.

### -విస్తృత ప్రచారం చేపట్టిన సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి.

**గుమ్మలక్ష్మీ పురం, ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్).**



పిడిఎఫ్ తరఫున ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి పోటీ చేస్తున్న కోరెడ్ల విజయ గారికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి అభ్యర్థించారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో సోమవారం సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి, పలువురు గిరిజన సంఘము నాయకులు వెంకటేశు, కామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి శివుని నాయుడు, భవన కార్మికుల సంఘం నాయకులు యామక గౌరు నాయుడు ఆధ్వర్యంలో కేజీబీవీ, మరియు గిరిజన బాలికల ఆశ్రమం పాఠశాల మరియు కొమరాడ జడ్పీ హైస్కూల్ మరియు గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ పాఠశాల లో విస్తృత ప్రసారం చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు జ్యోతి, సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయుచున్న కే. విజయ గౌరికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ఓటు ఎవరికి వేయాలి? ఎవరికి వేయకూడదు? ఎందుకు వేయాలి? ఎందుకు వేయకూడదు? అనే దానిపై ప్రతి చోట చర్చ జరుగుతున్నదని,ఇలాంటి సందర్భంలో ఉపాధ్యాయులు అంటేనే ప్రశ్నించేవారని, శాసన మండలి దాని ఉద్దేశ్యం పూర్తిగా నీరు గార్చే విధంగా రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలను మార్చేశాయన్నారు. కాబట్టి ఇలాంటి సందర్భంలో ఉద్యోగులు, ఉపాద్యాయులు కోసం నిరంతరం ఉద్యమాలే ఊపిరిగా పీడీఎఫ్ అభ్యర్థులు ఇప్పటికే పోరాటం చేస్తున్న నేపథ్యంలో ఎవరికి ఓటు వెయ్యాలి అనే విషయాన్ని విజ్ఞులైన ఉపాధ్యాయులందరూనిర్ణయించు కోవాల్సింది, ఎంచుకోవాల్సింది ఉపాధ్యాయులేనని, కాబట్టి శాసనమండలి యొక్క ఉద్దేశాన్ని నెరవేర్చి, హెూదాని, ఉన్నతిని కాపాడే నిజాయితీగా ఉపాధ్యాయుల సమస్యలపై ప్రతిరోజు పోరాటం చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరికి మీ ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి ఉత్తరాంధ్ర నుంచి ఒక ఉత్తమ మహిళను శాసనమండలికి పంపించవలసినదిగా కోరుతున్నామని అన్నారు. విజయ గౌరీ కి సీరియల్ నెంబరు ఒకటి లో ఒకటి వేసి శాసనమండలి కి పంపించాలని ఈనెల ఫిబ్రవరి 27 ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుంది కాబట్టి తప్పనిసరిగా వచ్చి అత్యధిక ఓట్లు మెజార్టీతో విజయ గౌరీ మేడంని గెలిపించాలని కోరారు.

## ఏపీటీఎఫ్ అభ్యర్థి మద్దతుగా తెదేపా విస్తృత ప్రచారం.



**దుంబ్రిగుడ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:-**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపర్చిన ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు కోరారు. మండలంలోని కించుమండలోని ప్రభుత్వ గిరిజన బాలుర, నందివలస బాలికల ఆశ్రమ పాఠశాలల్లో ఆ పార్టీ శ్రేణులు విస్తత ప్రచారాన్ని నిర్వహించారు. అరకు పార్లమెంట్ కోశాధికారి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపింపి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీ ఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ సర్పంచులు ఆనంద్, సుబ్బారావు, మండల కార్యదర్శి చినగెన్ను, నాయకులు నర్సయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి బలపరిచిన అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటరు వెయ్యాలి

### -తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్






**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 24, (మేజర్ న్యూస్).**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా కూటమి బలపరిచిన పాకలపాటి రఘు వర్మ క మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వైరిచర్ల వీరేశ్ చంద్ర దేవ్ కోరారు. సోమవారం కురుపాం నియోజకవర్గం లో గుమ్మలక్ష్మీపురం మండలం లోని పలు గిరిజన సంక్షేమ పాఠశాలలు మరియు జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఆయన విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా టీడీపీ మరియు జనసేనా పార్టీలు బలపరిచిన అభ్యర్థి పాకలపటి రఘువర్మ ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ నాయకులు, గుమ్మలక్ష్మిపురం మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాకలపాటి రఘువర్మ గెలిపించండి

### - సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన.



**నరసన్నపేట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట నియోజకవర్గం, జలుమూరు,సారవకోట మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ ఓటు అభ్యర్థించిన నరసన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన. ఫిబ్రవరి 27న జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శాసన మండలికి పోటీచేస్తున్న ఏపీటీఎఫ్, కూటమి ప్రభుత్వం, ఉపాధ్యాయ, అధ్యాపక,సంఘాలు ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయ సంఘాలు బలపరచిన పాకలపాటి రఘు వర్మ ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జలుమూరు,సారవకోటమండలలోని కరవంజి,జలుమూరు,లింగాలవలన,చల్లావానిపేట,శ్రీముఖలింగం,తిమడం,అల్లాడ, సారవకోట,అల్లుదు,బూడితి చిన్నాకిట్టలపాడు, హైస్కూల్ %డ%మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలోని ఉపాధ్యాయ ఓటర్ సభ్యులను కలిసి (1)మొదటి ప్రధానత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలడిందిగ బగ్గు అర్చన, రిటర్డ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు అభ్యర్థించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఎన్నికల పార్టీ పరిశీలకులు, రామకృష్ణ ,రిటర్డ్ ఉపాధ్యాయులు,ముకల్ల చిన్నయ్య ,బన్న శివకుమార్ , పార్టీ నాయకులు కత్తిరి వెంకటరమణ , ఎంపీపీ చిన్నల కుర్మినాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ధర్మాన తేజ్ కుమార్ , బగ్గు గోవింద రావు , అడపా చంద్రశేఖర్ ,వెలమల చంద్రభుసన్ ,కింజరాపు సత్యనారాయణ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు నిఘా నేత్రాలు ఏర్పాటు

### -నెల్లిమర్ల ఎస్ఐ గణేష్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**

గ్రామాల్లో నేరాలను నియంత్రించేందుకు నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ బి గణేష్ చెప్పారు. నెల్లిమర్ల మండలంలోని ఒమ్మి గ్రామంలో స్థానికులు అంబల్ల రమణ, అంబల్ల అరుణ్ సహకారంతో ఏర్పాటు చేసిన రెండు సీసీ కెమెరాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మండల కేంద్రం నెల్లిమర్లతో పాటు సతివాడ, రామతీర్థం, పారసాం, బొప్పడాం తదితర గ్రామాల్లో సీసీ కెమెరాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా ఏర్పాటు చెయ్యడానికి దాతలు ముందుకు రావాలని ఎస్ఐ కోరారు. దాతలు రమణ, అరుణ్, కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.

## పీసా చట్టంపై అందరూ అవగాహన పరుచుకోవాలి

### -ఉమ్మడి జిల్లా పరిషత్తు సీఈవో ఆర్.వెంకటరమణ.




**గుమ్మ లక్ష్మీపురం, ఫిబ్రవరి 24, (మేజర్ న్యూస్).**

పీసా చట్టంపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, పీసా కమిటీ చైర్మన్, ఉప చైర్మన్లు అందరూ అవగాహన పరుచుకొని దాని ఉపయోగాలు పూర్తిగా తెలుసుకోవాలని ఉమ్మడి జిల్లా పరిషత్ ముఖ్య కార్యా నిర్వహణాధికారి ఆర్. వెంకటరమణ కోరారు. సోమవారం ఆయన స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గత వారం రోజుల నుంచి పీసా చట్టంపై చేపడుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్యదర్శులకు, పంచాయతీ సర్పంచులకు,పీసా కమిటీ చైర్మన్ లు, ఉప చైర్మన్ లకు పీసా చట్టంపై పూర్తిగా అవగాహన ఉండేందుకు గాను ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరూ ఈ చట్టాలపై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకొని ఉండాలని అన్నారు. పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు ఇటువంటి చట్టాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఏ సమయంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించవచ్చు, తదుపరి అవగాహన కార్యక్రమాలను గురించి ఇటువంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.సాల్మన్ రాజు, ఈ వో పీ ఆర్ డి కె.ధర్మారావు తదితరులు ఉన్నారు.

## గ్యాస్ బాయ్ అదనంగా వసూలు చేస్తే డీలర్ పై చర్యలు

### -సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :**

గ్యాస్ సిలెండర్ ను సరఫరా చేసేటప్పుడు గ్యాస్ బాయ్ సిలెండర్ ఖరీదు కన్నా అదనంగా డబ్బులు తీసుకుంటే సంబంధిత డీలర్ పై చర్యలు తీసుకుంటామని సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. సోమవారం అయన ఛాంబర్లో గ్యాస్ డీలర్లతో జే సి సమావేశం ఏర్పాటు చేసారు. దీపం పథకం క్రింద అందిస్తున్న మొదటి విడత ఉచిత సిలెండర్ల కార్యక్రమం నవంబర్ లో ప్రారంభం అయ్యిందని, మార్చి వరకు మొదటి విడత కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో 5,2,668 మంది లబ్దిదారులు ఈ పథకం క్రింద లబ్ది పొందుతున్నారని, ఇప్పటికే 4,11,000 మంది లబ్ది పొందారని, ఈ మార్చి లోగా మిగిలిన వారికీ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఐ.వి.ఆర్.ఎస్. సర్వే లో లబ్ది దారులతో మాట్లాడడం జరుగుతోందని, సబ్సిడీ పడిందా, 24 గంటల్లోపలె పడిందా , గ్యాస్ బాయ్ అదనపు డబ్బు అడుగుతున్నారా వంటి ప్రశ్నలను అడగడం జరుగుతోందని, ఎక్కడైనా బాయ్ అదనంగా డబ్బులు అడిగాడని తెలిస్తే సంబంధిత డీలర్ పై లీగల్ మెట్రోలజి చట్టం ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డీలర్లే గ్యాస్ సరఫరా చేసే బాయ్స్ కు గట్టిగా చెప్పాలని ఆదేశించారు. ఈ సమావేశం లో డి.ఎస్.ఓ మధు సుధన్ రావు, లీగల్ మెట్రాలజి అసిస్టెంట్ కంట్రోలర్ రంగా రెడ్డి , హెచ్.పి.సి.ఎల్, బి.పి.సి.ఎల్, ఐ.ఓ.సి కంపెనీ డీలర్లు పాల్గొన్నారు

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం




**కొయ్యూరు ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ :**

నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నేతృత్వంలో సోమవారం ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మండలంలో గల పలు పాఠశాలల్లో టిడిపి కొయ్యూరు మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటి చేస్తున్న పాకలపాటి రఘువర్మ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కొయ్యూరు మండలం యూ చీడిపాలెం,పలకజీడి,డౌనూరు,చిట్టింపాడు పాఠశాలలకు వెళ్లి ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల మహిళా అధ్యక్షురాలు బోణంగి సత్యవతి,బూత్ ఇంచార్జి వారా కొండలారావు, పాటి వెంకటేష్ స్థానిక తెలుగు యువత సిరిభాల రాజు, జుర్ర రమేష్కార్య కర్తలు పాల్గొన్నారు.

## శివరాత్రి జాతరలో 200 మంది పోలీసులతో బందోబస్తు

### - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 26 నుంచి రెండు రోజులపాటు జరగనున్న శివరాత్రి ఉత్సవాలకు 200 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. రామతీర్థం పుణ్యక్షేత్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించి, సిబ్బందికి సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు కొనసాగుతుందన్నారు. తోపులాటలకు తావు లేకుండా సిబ్బంది చర్యలు చేపట్టాలని, ప్రధాన రహదారి పక్కన ఎటువంటి దుకాణాలు లేకుండా చూడాలని ఆదేశించారు. దొంగతనాలు, అల్లర్లు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సేవలతో కూడిన పహారా నిర్వహించాలని సూచించారు. అనంతరం సీసీ కెమెరాల యూనిట్ ను సందర్శించి పలు వివరాలను దేవస్థానం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు సీతారామస్వామిని ఎస్పీ దర్శించుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు, విజయనగరం డీఎస్పీ శ్రీనివాసరావు, సిఐ జి రామకృష్ణ, ఎస్సై గణేష్ పాల్గొన్నారు.

## మార్చి 1 నుంచి పశువ్యాధి నియంత్రణా పథకం



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 24 ,మేజర్ న్యూస్ :**

జాతీయ పశువ్యాధి నియంత్రణా పథకంలో భాగంగా మార్చి 1 నుంచి 30 వరకు జిల్లాలో పశువ్యాధి నియంత్రణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని పశు వ్యాధుల నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను సోమవారం తమ ఛాంబర్లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వైవి రమణ మాట్లాడుతూ, గాలికుంటువ్యాధి నిరోదక టీకాల కార్యక్రమం, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. పశువులకు సకాలంలో టీకాలు వేయించి, వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జెడి వైవి రమణతోపాటు, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, వ్యవసాయశాఖ ఎడి అన్నపూర్ణ పాల్గొన్నారు.

## పాకలపాటి రఘు వర్మను గెలిపించండి : వ్యాయామ ఉపాధ్యాయులను కోరిన జనసేన నాయకులు అవనాపు విక్రమ్



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి మద్దతునిచ్చిన ఎపిటిఎఫ్ అభ్యర్ధి పాకలపాటి రఘువర్మ కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి, అత్యధిక మెజార్టీతో ఆయన్ని గెలిపించాలని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ కోరారు. సోమవారం ఉదయం విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన పలువురు వ్యాయామ ఉపాధ్యాయులను కలిసి, రఘువర్మ గెలుపుకు సహరించాలని కోరారు. విద్యారంగ అభివృద్ధికి, ఉపాద్యాయ సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న రఘువర్మ ని ఉపాద్యాయులంతా కలసి కట్టుగా మరోసారి శాసన మండలికి పంపించాలని కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమమే తన ఏకైక లక్ష్యంగా ముందుకు సాగే రఘువర్మ వంటి నిస్వార్ధపరులు చట్టసభలలో ఉపాద్యాయుల గొంతు అవుతారని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరికి ఆమోదయోగ్యులై, అందరివాడుగా మన్ననలు పొందిన పాకలపాటి రఘువర్మ గెలుపుకు ఉపాధ్యాయులు అందరు సహాయ, సహాకారాలు అందించాలని అవనాపు విక్రమ్ కోరారు. జనసేన పక్షాన పాకలపాటి రఘువర్మ ఎన్నికల ప్రచారంలో అవనాపు విక్రమ్ తో పాటు జనసేన నాయకులు పత్తిగిల్లి వెంకటరావు, మండల లోకేష్, షేక్ మారేష్, ఎర్నింటి నరసింగరావు, నేరడపల్లి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా ఉత్పత్తుల విక్రయాలకోసం రోడ్డుప్రక్కన స్టాల్స్

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 24 , మేజర్ న్యూస్ :**

పంటల దిగుబడి పెంచడం, నాణ్యమైన పంటల ఉత్పత్తి, ఉత్పాధకత, సేంద్రీయ సాగును ప్రోత్సహించడం, మార్కెట్ సౌకర్యాలను కల్పించడం, రుణసాయం అందించి ప్రోత్సహించడం కోసం జిల్లాలో రెండు ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లష్టర్లును ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈ క్లష్టర్ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై తమ ఛాంబర్లో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దత్తిరాజేరులోని పోరలి, సరేవలస, టి.బూర్జవలస, గడసాం గ్రామాలను ఒక క్లష్టర్గా, రామభద్రాపురం గ్రామాన్ని ఒక క్లష్టర్గా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. దత్తిరాజేరు క్లష్టర్లో 283 రైతు కుటుంబాలు, రామభద్రాపురం క్లష్టర్లో 290 కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. మూడేళ్లపాటు అమలయ్యే ఈ కార్యక్రమంలో భాగంగా, ఎంపిక చేసిన గ్రామాల్లో సుమారు రూ.40లక్షల వ్యయంతో రైతులకు మౌలి సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాలు, రుణ సహాయాన్ని అందించేందుకు వ్యవసాయ, అనుబంధ శాఖల వారీగా సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. గ్రామాల వారీగా రైతులు, ఉద్యాన రైతులు, మత్స్యకారులు, పశు పెంపకం దార్లతో సమావేశాలను నిర్వహించి, వారి అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. గ్రామాల్లో వీరికి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఎప్పిఓల ద్వారా కలెక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వయం శక్తి సంఘాల ఉత్పత్తులను విక్రయించేందుకు ఎస్హెచ్జిల చేత రోడ్డు ప్రక్కన కంటైనర్లద్వారా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికను సిద్దం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో 20 కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కేంద్రాల్లో సుమారు 1200 రకాల మహిళా సంఘాల ఉత్పత్తులతో పాటు టీ, కాఫీ లాంటి పానీయాలను కూడా విక్రయించాలని సూచించారు. ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా, విక్రయాలు జరగడానికి ఆస్కారం ఉన్న ప్రాంతాలను మాత్రమే గుర్తించాలని చెప్పారు. జాతీయ రహదారులు, పర్యాటక ప్రదేశాల్లో వీటిని ఏర్పాటు చేయడం ద్వారా మంచి విక్రయాలు జరిగే అవకాశం ఉందని, రెండు రోజుల్లో ఈ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ వైవి రమణ, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, ఆర్ అండ్బి ఎస్ఈ కాంతిమతి, జాతీయ రహదారులు, వ్యవసాశాఖ, మత్స్యశాఖ, డిఆర్డిఏ అధికారులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్స్ పంపిణీ



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:**

విద్యార్థులకు చేయూత కార్యక్రమం లో భాగంగా క్షత్రియ యూత్ పెడరేషన్ (%ఖ్ఫీ%) హైద్రాబాద్ వారు ఈ రోజు జొన్నవలస %గ్రాఎ% స్కూల్ లో 10 వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ , జామింట్రీ బాక్స్,పెన్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు విజయనగరం క్షత్రియ పరిషత్, యూత్ పరిషత్, మరియు జొన్న వలస గ్రామ పెద్దల చేతుల మీదగా విద్యార్థిని విద్యార్థులకి ఈ కిట్ లను అందించడం జరిగింది.ఈ సందర్బంగా క్షత్రియ పరిషత్ కార్యదర్శి సాగి శివాజీ రాజు మాట్లాడుతూ విద్యార్థులకి ఏళ్ల వేళల క్షత్రియ సమాజం తోడు నీడగా ఉంటుందని వారికి ఎప్పడు ఏ అవసరం వచ్చినా వాటిని తీర్చటానికి ప్రయత్నిస్తామని గడచిన పదిహేను సంవత్సరాలుగా విద్యార్థులకి పుస్తకాలు మరియు కిట్ లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు . ట్రెజరర్ జి.రామ రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు క్రమశిక్షణ కలిగివుండాలని ఆ విదంగా ఉపాధ్యాయలు వారిని తీర్చిదిద్దాలని అప్పుడే వారు పూర్తి విద్యావంతులు అవుతారని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో సభ్యులు అప్పన్న బాబు, రాజేష్ బాబు, జి ఎస్ ఎన్ రాజు . శేఖర్ రాజు యూత్ పరిషత్ సభ్యులు ఈపూరి శేఖర్ రాజు, లక్ష్మీపతి వర్మ గ్రామ పెద్దలు తదితరులు పాల్గున్నారు

## పాస్ పుస్తకాలు జారీ చేస్తాం: తహసిల్దార్



**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్):**

వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, క్షేత్రస్థాయిలో పరిశీలించే ప్రతి ఒక్క రైతు పండిస్తున్న భూమికి హక్కు పత్రాలతో పాటు 1%ఎ% ను పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తానని తాసిల్దార్ విజయ దుర్గ అన్నారు. మండలంలోని గంగాపురం పంచాయతీ తానవలస గిరిజన గ్రామానికి చెందిన గిరిజనులు సోమవారం తాసిల్దార్ కు కలిసి వినతిపత్రం అందజేశారు. అనేక ఏళ్ల నుంచి గ్రామానికి చెందిన గిరిజనులము 82 ఎకరాల భూమి సాగు చేస్తున్నామని, ఇందుకు సంబంధించి హక్కు కల్పిస్తూ పాస్ పుస్తకాలు 1బి జారీ చేయాలని సిపిఎం పార్టీ నాయకులు కృష్ణమూర్తి , పి రాము ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

## సమస్యలు పరిష్కరించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న హెచ్ జి.ఇన్ ప్రా పై చర్యలు తీసుకోవాలి కంపెనీ ఎదుట గిరిజనులు రాస్తా రోక





**రామభద్రపురం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్**

రామభద్రపురం ఏజెన్ న్యూస్ మండల పరిధిలో రాయివలస గిరిజన గ్రామపంచాయతీ ప్రాంతంలో సిక్స్ లైన్ పనులు చేస్తున్న హెచ్ జి ప్ర కంపెనీ తమ సమస్యలను పరిష్కరించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని గిరిజనులు ఆరోపించారు ఈ మేరకు సోమవారం కంపెనీ ఎదుట రాస్టా రోక బెటాయింపు కార్యక్రమం నిర్వహించి నిరాశ వ్యక్తం చేశారు ఈ ప్రాంతం మీదగా సిక్స్ లైన్ రోడ్డు వెళ్లడం వల్ల గిరిజన గ్రామాలు రోడ్లన్నీ పాడు అయిపోయాయని తెలిపారు అలాగే మా గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని జీలిక వలస పాఠశాల పిల్లలు స్కూల్ కి వెళ్లడానికి రహదారి సౌకర్యం లేదని తెలిపారు కొన్ని నెలల కిందట ఈ సమస్య పరిష్కరించాలని గతంలో కూడా రాస్తా రోక నిర్వహిస్తే 15 రోజులు సమస్య పరిష్కరిస్తానని మాటిచ్చి కంపెనీ అమలు చేయలేదని గిరిజనులు ఆడారి జై రావు కొత్తల రాజయ్య భేటీకారి ప్రసాదు కుడుమూరి బాలయ్య తెలిపారు ఇప్పటికైనా సమస్య పరిష్కరించే వరకు ఎక్కడి నుంచి కదిలే ప్రసక్తి లేదని బిసెమించి కూర్చున్నారు ఈ సమస్య పరిష్కరించమని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన కు కంపెనీ పట్టించుకోలేదని వాపోయారు జుమ్మ వలస జీలిక వలస స్మశానవాటికి వెళ్లేందుకు రహదారి కూడా లేదని ఇక్కడ కంపెనీ ఏర్పాటు చేయడం వల్ల దుమ్ము దూళి వలన పంటలు నాశనం అవుతున్నాయని తెలిపారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆ యొక్క సమస్యను పరిష్కరించాలని వారు కోరారు దీనిపై కంపెనీ సీనియర్ మేనేజర్ అంబాల రవి కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని సమస్యలు పరిష్కరించామని మిగిలిన సమస్యలు పరిష్కరించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్ ప్రసాద్

## భగవద్గీత ప్రసారం



**రామభద్రపురం మేజర్ న్యూస్**

ఈనెల 26న మహాశివరాత్రి సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక బొబ్బిలి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మండలంలో కొండ పాలవలస సోంపురం గ్రామాల్లో భగవద్గీత అనుబంధ గ్రంధాలు ప్రసారం మహాశివరాత్రి పండగపై ప్రసారం నిర్వహించారు త్రైతసిద్ధాంతి ప్రబోధ సేవా సమితి బొబ్బిలి కమిటీ అధ్యక్షులు సభ్యులు సిహెచ్ అప్పలనాయుడు ఆదిలక్ష్మి మేఘన నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## వైసిపి కురుపాం నియోజకవర్గ వాణిజ్య విభాగపు అధ్యక్షులుగా బోటు లక్ష్మీనారాయణ.

### -మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవానికి కృతజ్ఞతలు తెలిపిన బిఎల్.





**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 24, (మేజర్ న్యూస్).**

కురుపాం నియోజకవర్గం వైసీపీ వాణిజ్య విభాగానికి అధ్యక్షులుగా గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త బోటు లక్ష్మీనారాయణ ను వైసిపి అధిష్టానం నియమించారు. ఈ మేరకు సోమవారం మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి నివాసానికి వెళ్లే లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కృపా నియోజకవర్గంలో వర్తక వాణిజ్య విభాగానికి సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న తన వంతు సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. తాను గతంలో వైసిపి లో చురుకైన పాత్రను పోషించానని, ఈ మేరకు తనపై మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి ఆదేశాలతో అధిష్టానం తనకు ఈ పదవిని ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కే. దీనమయ్య, గుమ్మలక్ష్మీపురం మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు బొత్తాడ గౌరీ శంకర్రావు, వైసిపి నాయకులు వహీద్ ఖాన్, మద్ది శ్రీధర్, ఎద్దు మురళి, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అవంతి డిగ్రీ విద్యార్థిని సుంకర జనని రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ

**తగరపువలస, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :**



అవంతి డిగ్రీ కాలేజ్ తగరపువలస నందు బి. ఎస్సి. మొదటి సంవత్సరం కెమిస్ట్రీ గ్రూప్ చదువుతున్న సుంకర జనని అనే విద్యార్థిని, జనవరిలో నెలలో తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం మండలం డాన్ బస్కో పాఠశాలలో జరిగిన రా ష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీనందు అత్యుత్తమ ప్రతిభ కనబరచి తృతీయ స్థానం కైవసం చేసుకుని, తద్వారా జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక కాబడింది. ఈ విషయమై మాజీ మంత్రి, అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి శ్రీనివాసరావు), డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పిన్నింటి రామకృష్ణ, డైరెక్టర్ ఆకుల చంద్రశేఖర్, పీఈటి చంద్రశేఖర్, మరియు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో స్నాతకోత్సవం







**తగరపువలస, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :**

సంగివలస ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో 2019-20 విద్యాసంవత్సరం లో చేరిన విద్యార్థులు వారి వైద్య విద్యని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాలలో స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీన్ డా. పి.వి. సుధాకర్ అధ్యక్షత వహించారు. డా. డి. నాగేశ్వర్ రెడ్డి, చైర్మన్, ఏషియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ గాస్ట్రోఎంటరోలాజి ముఖ్య అథితిగా విచ్చేసారు. డా.డి. ఎన్. రెడ్డి విద్యార్థులను ప్రశంసించి గొప్ప డాక్టర్ కావాలంటే పాటించవలసిన నియమాలని వివరించారు. దీనిలో భాగంగా విజయవంతంగా వైద్య విధ్య పూర్తి చేసిన 123 మంది విద్యార్థులకు డా. డి. నాగేశ్వర్ రెడ్డి, డీన్ డా. పి.వి. సుధాకర్, సి.ఇ.ఓ డా. చంద్ర శేఖర్ రెడ్డి వైద్య పట్టాలను అందించారు. అత్యధిక మార్కులు పొందిన 16 మంది విద్యార్థులకు బంగారు పథకాలు బహుకరించారు. ఉత్తమ విద్యార్థిగా డా. మౌనిక చలుమూరి ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా. అందె కృష్ణ మూర్తి, అదనపు సూపరింటెండెంట్ డా. ప్రతిమాదేవి, వివిధ విభాగాధిపతులు, అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ పి. శివ ప్రసాద్, విద్యార్థుల తల్లితండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భముగా అన్న సమారాధనకు ఆహ్వానం.



**గొలుగొండ. మండలం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్**

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కేఎల్ పురంమేజర్ పంచాయతీ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పుష్కరించుకుని శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం శివరాత్రి పర్వదినాన కొత్త రంగులను రూపుదిద్దుకొని దీపాల కాంతులతో అలంకరణ చేసి ఆలయం వద్ద బుదవారం భారీ ఎత్తున అన్న సమరాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులు ప్రతి ఒక్కరూ వచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని ఈ సందర్భంగా స్థానిక బ్రహ్మలు మాట్లాడుతూ సుమారుగా చుట్టుప్రక్కల గ్రామాలను కలుపుకొని నాగపురం కొంగ సింగి రత్నంపేట లింగంపేట నుంచి 3000 నుంచి 4000 మంది పాల్గొంటారని వచ్చిన ప్రతి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్థానిక కార్పెంటర్స్ యూనియన్ సభ్యులు తెలిపారు..

## నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీ పి శ్రీనివాసరావు దార మఠం సందర్శించి



**గొలుగొండ మండలం ఫిబ్రవరి 25మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలో పాత మల్లంపేట పంచాయతీలో ధారమట్టం శివాలయ నర్సీపట్నం డిఎస్పి శ్రీ పి శ్రీనివాసరావు గారు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రేవతమ్మ గారు సందర్శించి మహాశివరాత్రి సందర్భంగా జరుగు వేడుకలకు బందోబస్తు మరియు ట్రాఫిక్ నిబంధన గురించి సూచనలు చేయడం జరిగింది. గొలుగొండఎస్సై పి రామారావు కేడిపేట ఎస్సై వైతారకేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పోతురాజు బాబు ఉత్సవాలను బాధ్యతగా తీసుకోవాలి

### - నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ



**కారిక మతం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:**

చీమలపాడు పంచాయతీ కళ్యాపులోవ లో ఈనెల 26 నుంచి 28 వరకు నిర్వహించిన పోతురాజు బాబు ఉత్సవాలను ప్రభుత్వ అధికారులందరూ బాధ్యతగా తీసుకోవాలని నర్సీపట్నం వివి రమణ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఉత్సాహానికి ముందస్తు సన్నాహ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పారిశుధ్య సమస్య తలెత్తకుండా పంచాయతీరాజ్ అధికారులు, త్రాగునీటికి కొరత రాకుండా గ్రామీణ నీటి సరఫరా అధికారులు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా పోలీస్ శాఖ, స్నాన ఘట్టాల వద్ద ప్రమాదం జరగకుండా పోలీస్ అగ్రిమాపక సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు . ఎండోమెంట్ శాఖ భక్తులకు అవసరమైన సౌకర్యాలు దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని వివరించారు. అంగన్వాడి సిబ్బంది సచివాలయ సిబ్బంది , రెవెన్యూ సిబ్బంది స్నాన ఘట్టాలు దేవాలయం వద్ద భక్తులకు అవసరమైన సలహాలు సూచనలు సౌకర్యాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటరమణ, ఇన్చార్జ్ ఎండివో స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దళిత డాక్టర్ సుధాకర్ పై ఎమ్మెల్యే గణేష్ ఏ విధంగా వ్యవహరించారో అందరికీ తెలుసు.

### -మాజీ ఎమ్మెల్యే గణేష్ పై విరుచుకుపడ్డ కౌన్సిలర్ ధనివిరెడ్డి మధు

**నర్సీపట్నం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:**



ఆక్రమిత భూమిలో కట్టడం వల్లే కూల్చేందుకు అధికారులు వెళ్లారు. విలేకరుల సమావేశంలో 24వ వార్డ్ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు అక్రమిత ఇంటి వ్యవహారంపై మాట్లాడారు. ఎటువంటి అనుమతులు లేకుండా నీటి పారుదల శాఖకు చెందిన కాలువతో ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించారు. దీనిపై ఆరు నెలల క్రితమే సంబంధిత అధికారులు నోటీసులు ఇచ్చారు. దీంతో శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించగా, కోర్టు కూడా ఆక్రమిత భూమిలో కట్టారంటూ తిరస్కరించింది. సోమవారం ఉదయం రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లి చర్యలు చేపట్టారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే గణేష్ ఇష్టారాజ్యంగా మాట్లాడారని, బుద్ధి తక్కువ మాటలు మాట్లాడటం మంచి పద్ధతి కాదని మధు విమర్శించారు. అయ్యన్న ఇంటి గోడను కూల్చే ఘటనలపై అప్పట్లో అధికారులే నిర్ణయం తీసుకుని పని చేసుకున్నారు. ఆక్రమణలుంటే తొలగిస్తామని అప్పట్లో ఉపన్యాసాలు ఇచ్చిన గణేష్, ఇప్పుడు మడత రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. అప్పుడు అయ్యన్నకు ముందుగా నోటీసు ఇవ్వకుండా, అర్ధరాత్రి గోడపై అంటించి, వందల మంది పోలీసుల సమక్షంలో కూల్చేందుకు ప్రయత్నించారు. ఆ రోజు చట్టం తన పని తాను చేసుకుంటుందని చెప్పిన గణేష్, ఇప్పుడు చట్టం పని చట్టం చేసుకుని పోతుందని అన్నారు.. అక్రమ భూమిలో నిర్మాణం కాదని నిరూపించాల్సిన బాధ్యత శ్రీనివాస్‌దేనని మధు సవాల్ విసిరారు. కక్షపూరిత చర్యలంటూ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని, దళిత డాక్టర్ సుధాకర్ వ్యవహారంలో గణేష్ ఏ విధంగా వ్యవహరించారో అందరికీ తెలుసని అన్నారు. జగన్‌కు, గణేష్‌కు తెలియకుండా అయ్యన్న ఇంటి గోడను కూల్చారా? అని ప్రశ్నించారు. "మీరు చంపేస్తే మేం చూస్తూ ఊరుకోం. అధికారంలేని సమయంలోనే ఎదురొడ్డి నిలబడ్డాం. ఇది ఇంకా ముగియలేదు, ముందుంది ముసళ్ల పండగ," అని మధు హెచ్చరించారు.అప్పట్లో అయ్యన్న తప్పు చేశారని ఆరోపించిన గణేష్, అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు నిరూపించలేకపోయారని ప్రశ్నించారు. హుందాగా వ్యవహరించకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా జరిగితే అయ్యన్న ఒప్పుకోరని స్పష్టం చేశారు."మాజీ ఎమ్మెల్యే గణేష్, మీ ఇల్లు ఎక్కడ నిర్మించారు? విలేకరులకు చూపించండి, అసలు బండారం బయటపడుతుంది," అని మధు వ్యాఖ్యానించారు.

# కొత్తరేగ గ్రామం లో శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు





రామభద్రపురం మేజర్ న్యూస్

నే య నా బి, ేష క ం

మండల పరిధిలో కొత్తరేగ గ్రామంలో శ్రీశ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో రెండో వార్షికోత్సవం ఘనంగా ఘనంగా నిర్వహించారు సోమవారం ఉదయం 5 గంటల నుండి పార్వతి ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాలు పాతరేగానవలస దప్పులపూడిపరమేశ్వర విగ్రహానికి పాలాభిషేకం జలాభిషేకం భక్తులతో ఆలయ పురోహితులుప్రభాకర్ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తులతో నిర్వహించారు అనంతరం పార్వతీ పరమేశ్వరులకు కళ్యాణం ఘనంగా నిర్వహించారు సాయంత్రం 6 గంటలకు పార్వతీ పరమేశ్వరులను పల్లకిలో శివనామస్మరణతో కొలాటల చెక్కభజనతో స్వామివారిని ఊరేగించారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కొనసాగుతున్న భూ ఆక్రమణల తొలిగింపు.

## -బ్రోకర్ల దందాకు బలి అవుతున్న పేదలు. - రోడ్డు న పడ్డ వందల కుటుంబాలు.




పలాస,ఫిబ్రవరి 24,మేజర్ న్యూస్.

పలాసలో భూ ఆక్రమణల తొలగింపు కొనసాగుతూ ఉంది.బ్రోకర్ల దందాకు అనేకమంది పేదల బ్రతుకులు బలయ్యాయి దీంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలోగల సూది కొండ,పురుషోత్తపురం రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 51 లో ఆక్రమణల తొలగింపు చర్యలు సోమవారం నాటికి రెండవ రోజు కు చేరుకుంది.ఆదివారం ఉదయం నుంచి ప్రారంభమైన ఆక్రమణలు తొలిగింపు కార్యక్రమం ఆరోజు సాయంత్రానికి నిలిపివేయగా సోమవారం ఉదయం నుంచి మళ్లి ప్రారంభమయ్యాయి.ఆక్రమించిన స్థలంలో పునాదులు,దిమ్మలు వరకు తొలగించగా సోమవారం అక్కడ నిర్మించిన పెద్ద పెద్ద పునాదులు,భవనాలు కూడా ఆరు జెసిబిల సహకారంతో తాహసిల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి,కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సహకారంతో తొలగింపు చర్యలు చేపడుతున్నారు.కేంద్రియ విశ్వ విద్యాలయానికి పది ఎకరాలు స్థలం కావాల్సి ఉండగా ఈ ప్రాంతంలో 9,10 ఎకరాలు డి.పట్టా భూమి ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించి ఆయా ప్రాంతాలలో ఉన్న అక్రమణలను తొలగిస్తున్నారు.ఈ పక్రియ మంగళవారం నాటికి పూర్తి స్థాయిలో తొలగించి చదును చేసి పబ్లిక్ హెల్త్ శాఖకు రెవెన్యూ శాఖ అప్పగించనుంది.బలి అయిపోయిన పేదల బతుకులు.పురుషోత్తపురం రెవెన్యూ పరిధిలో అధికారులు చేపడుతున్న ఆక్రమణల తొలిగింపు చర్యలలో చాలా మంది నిరుపేదలు బలి అయిపోయారు. భూ దళారులు కాసుల కక్కుర్తి, రెవెన్యూశాఖ అధికారులు నిర్లక్ష్యవైఖరి కారణంగా పేదలు బలి అయిపోతున్నారు. కొన్నేళ్ల క్రితం కొంత మంది దళారులు సర్వే నెం 51లోని భూమిని ఆక్రమించుకుని తమకు రెవెన్యూ పట్టా ఉందని అమ్మకాలు చూపెట్టారు.తక్కువ ధరకే ఇంటి స్థలం దొరుకుతుందని ఆశపడిన పేదలు బంగారం తాకట్టు పెట్టి, వడ్డీ లకు అప్పులు చేసి భూ దళారులకు లక్షల రూపాయలు చెల్లించగా దళారులు అడ్డదారిలో వారికి నకిలీ ధృవ పత్రాలు చూపించి స్థలాలను అప్పగించారు.దీనితో అప్పులు చేసి,బంగారం తాకట్టుపెట్టి స్థలం కొనుగోలు చేసిన పేదలు స్థలాలు తమవే అనిపించుకునేందుకు మరింత అప్పులు చేసి స్థలాలపై పునాదులు,చిన్నపాటి రేకు షెడ్లు నిర్మించుకున్నారు.ప్రభుత్వం ఆక్రమణలు తొలిగింపుపై ప్రత్యేక దృష్టి సారించడం, కేంద్రియ విశ్వవిద్యాలయానికి స్థలం అవసరం కావడంతో రెవెన్యూ అధికారుల కన్ను సర్వే నెం 51పై పడి ఆక్రమణలు తొలిగింపుకు శ్రీకారం చుట్టారు.ఈ ఆక్రమణలు తొలగింపు చర్యలలో బాగంగా చాలా మంది నిరుపేదల బ్రతుకులు రోడ్డున పడ్డాయి.ఇలా జరుగుతుందని తాము ఉహించలేదని,ఈ స్థలం రెవెన్యూ అనుమతులు పొందిన స్థలంగా భావించి అప్పులు చేసి కొనుగోలు చేశామని నేడు వీటిని తొలిగించడంతో తామాంతా అన్యాయానికి గురయ్యామని, దళారులు చేసిన తప్పుడు పనులకు తాము బలి అయిపోయామని,దీనిని ఉన్నతాధికారులు తమ పేదబతుకులను దృష్టిలో పెట్టుకొని తమకు న్యాయం చేయాలని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులను వేడుకుంటున్నారు.

# కంటి క్యాన్సర్ పై అవగాహన అవసరం

## - ఎల్ వి ప్రసాద్ డాక్టర్. లావణ్య మద్ది

ఆరిలోవ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్



క్యాన్సర్ ఊపిరితిత్తులు, రొమ్ము లేదా చర్మానికి సంబంధించినదని అనుకుంటారు, కానీ క్యాన్సర్ కళ్ళను కూడా ప్రభావితం చేస్తుందని చాలా కొద్దిమందికి తెలుసు, కంటికాన్సర్ అరుదయినప్పటికీ, త్వరితంగా గుర్తించకపోతే అది ప్రాణాంతకం కావచ్చు, మరియు శాశ్వతంగా చూపు పోవడానికి లేదా కంటిని పూర్తిగా తీసివేయడానికి దారితీయవచ్చు. దురదృష్టవశాత్తూ, అవగాహనా లోపం చాలా కేసులు తీవ్రమైన దశలో గుర్తించబడటానికి దారితీస్తున్నది. ఆ దశలో చికిత్స ఎంపికలు పరిమితమవుతాయి.కంటి కాన్సర్ అరుదు కావచ్చు. కానీ నిర్లక్ష్యం చేస్తే, అదిప్రమాదకరం చూపును, కంటిని, జీవితాలను రక్షించడంలో అవగాహన పెంచడం, త్వరగా గుర్తించడాన్ని మెరుగుపరచడం భారీ వ్యత్యాసాన్ని తెస్తుంది. మే నెలలో, రెటినోబ్లాస్టోమా వారం సందర్భంగా, ఈ వ్యాధితో బాధపడుతున్న పిల్లలలో త్వరిత గుర్తింపు మరియు చికిత్సపట్ల అవగాహన పెంచడానికి, నిధులు సేకరించడానికి ఎల్విప్రసాద్ నేత్రవైద్య విజ్ఞాన సంస్థ ఒకవార్షికపరుగు' వైటథాన్' నిర్వహిస్తున్నది. త్వరగా గుర్తిస్తే రెటినోబ్లాస్టోమా ఒక నయంచేయగల కంటి కాన్సర్,కంటిలో ఏవైనా అసాధారణ మార్పులు మీరుగమనిస్తే, ఆలస్యం చెయ్యకండి ఈరోజే కంటిపరీక్షచేయించుకోండి అని ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, జి ఎం ఆర్ వరలక్ష్మి క్యాంపస్, వైజాగ్ నుండి డాక్టర్ లావణ్య మద్ది కోరుకుంటున్నారు.

# కన్నుల పండుగగా ఆంజనేయస్వామి వార్షికోత్సవం



రావికమతం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:

మండల కేంద్రం ఆంజనేయస్వామి 28వ వార్షికోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాల భాగంగా తెల్లవారు జామ నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు పాలకుర్తి శ్రీనివాసరావు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి ఎడ్లబండ్ల పరుగు పందాలు నిర్వహించారు. వీటిలో 12 బళ్ళు పాల్గొన్నాయి. భారీ స్థాయిలో బాణాసంచ వెలిగించారు. జిల్లాలోని ప్రసిద్ధి గాంచిన కళాకారులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి.

# రఘువర్మకు మొదట ప్రాధాన్యత ఓటు వేయాలి ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు జెసి రాజు



రామభద్రపురం. మేజర్న్యూస్

ఈనెల 27 జరున్న శాసనమండలి సభ్యుని ఏపీటీఎఫ్ అభ్యర్థి వి రఘువర్మ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించా వలసిందిగా ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు జెసి రాజు ఉపాధ్యాయులను కోరారు సోమవారం ఎన్నికల ప్రచారం కార్యక్రమం రామభద్రపురం గ్లోబల్ యు పాఠశాల నిర్వహించ రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది అభ్యర్థులు పోటీపడుతున్న శాసనమండలి అభ్యర్థులు అవినీతి లేని ఉన్నతమైన వ్యక్తిత్వం సామాజిక సేవ నేపథ్యం విద్యారంగ సమస్యల పరిష్కారం ఉపాధ్యాయ శ్రేయస్సును కాంక్షించే నాయకుడు రఘువరన్ ఆయనను శాసన మండలికి పంపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు ఈ సమావేశంలో కోలా బలరాం పాల్గొన్నారు

# అటవీ భూములు రెవెన్యూ భూములు దర్జాగా కబ్జా

గొలుగొండ, మండలం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్



గొలుగొండ మండలంలో కొంగ సింగి గ్రామరెవిన్యూ పరిధిలో అటవీ భూములు రెవెన్యూ భూములు దర్జాగా కబ్జా చేస్తున్నా అధికారులు మాత్రం స్పందించడం లేదు పంట కాలువలు వ్యవసాయ కందకాలను కలిపేసుకుంటూ సదును పేరుతో గ్రావెల్ అమ్ముకుంటూ అనుమతులు లేకుండా కొండ ప్రాంతంలో బ్లాస్టింగ్ లు పెడుతూ బ్లాస్టింగ్ చేయగా వచ్చిన రాయిని కొమ్ముక తారు రోడ్డు పక్కనే పంట కాలువను కప్పేస్తున్నారు బ్లాస్టింగ్లకు ఎవరు అనుమతి ఇచ్చారన్న దానిపై స్పష్టత లేకుండా చుట్టుపక్కల ఉన్న రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారు ఈ విషయంపై కలెక్టర్కు ఫిర్యాదు చేసిన స్థానిక అధికారులు అండదండలతో విచ్చలవిడిగా పెద్ద పెద్ద మిషన్లు లారీల సహాయంతో యదేచ్ఛగా ఆక్రమణలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ భూముల్లో ఉన్న రాయి తీసేందుకు జరుపుతున్న బ్లాస్టింగ్లతో చుట్టుపక్కల ఉన్న రైతులు భయాందోళనలు చెందుతున్నారు అంతేకాకుండా ఇదంతా అటవీ ప్రాంతం కావడంతో వన్యప్రాణులకు తీవ్ర అసౌకర్యం కలిగేలా శబ్దాలు రావడంతో వన్యప్రాణులు మరణించే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందని దీనిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు అభ్యర్థించారు..

# పల్లా ఊర్లో పరేషాన్ స్థలం విషయంలో రాజీలేదంటున్న గ్రామస్తులు

గొలుగొండ, మండలం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్



గొలుగొండమండలంలో సిహెచ్ నాగపురం పంచాయితీ శివారు పల్లావూరు గ్రామంలో స్థల వివాదం రాజుకుంది. గ్రామస్తులు గ్రామ అవసరాల కొరకు కేటాయించిన స్థలాన్ని పల్లా చిన్న అలియాస్ దేముడు అక్రమించుకుని ఉంటున్నారు దాన్ని ఖాళీ చేయించే విషయంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లా చిన్న అలియాస్ దేముడు. ఆవులకు గేదెలకు నివాసం ఏర్పాటు చేసిన తాటి ఆకుల పాకను తొలగించే ప్రయత్నం చేయగా. ఇదే కుటుంబానికి చెందిన పల్లా ధనాజీ అనే వ్యక్తి మేము కుటుంబంతో సహా చనిపోతామని 10 లీటర్ల నిండుడీజిల్ టిన్ను పట్టుకొని హంగామా సృష్టించగా అప్పటికే రంగ ప్రవేశం చేసిన పోలీసులు, డీజిల్ టిన్నును లాక్కొని వారిని వారించారు. రెవిన్యూ అధికారులు రంగ ప్రవేశం చేసి గ్రామస్తులను శాంతింప చేసి సర్ది చెప్పె ప్రయత్నం చేయగా వివాదాస్పద స్థలంలో ఉన్న కమ్మలు పాకని పూర్తిగా గ్రామస్తులు ధ్వంసం చేశారు దీంతో అధికారులు ఏమీ చేయలేని స్థితిలో వెనిదిరిగారు...

# పోలింగు సిబ్బందికి రెండవ విడత శిక్షణ



అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:

పోలింగ్ ప్రక్రియపై పీఓలు, ఏపీఓలు పూర్తి అవగాహన కల్పించుకొని ఎన్నికల విధులను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. ఈ నెల 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికలపై సెక్టారు అధికారులు, ప్రీసీడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రీసీడింగ్ అధికారులు మరియు ఇతర పోలింగు సిబ్బందికి సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు, నిబంధనల మేరకు నడుచుకోవాలని పేర్కొన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఈ ప్రక్రియలో సంయమనం పాటిస్తూ, సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరగనుందని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. పంపిణీ కేంద్రం వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రిని చెక్ లిస్ట్ లో పొందుపరచిన మేరకు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ అనంతరం తమ బృందంతో కలిసి నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, సూచనలను పాటిస్తూ బాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. చిన్న తప్పిదానికి తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వర్తించాలని తెలికారు. జిల్లాలో 2885 మంది ఓటర్లు ఉన్నారని, సాయంత్రం నాలుగు గంటల తరువాత వరుసలో గల ఓటర్లకు టోకెను ఇచ్చి ఓటింగు పక్రియ పూర్తిచేయాలని తెలిపారు. పోలింగు కేంద్రంలో సిబ్బందికి అవసరమైన బోజన, వసతి సదుపాయాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నదన్నారు. పోలింగు కేంద్రంలో ప్రిసైడింగు అధికారి ఆదేశాలను సిబ్బంది తప్పని సరిగా పాటించాలని, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఎటువంటి యిబ్బందులు రాకుండా పోలింగు పూర్తిచేయాలని తెలిపారు. పోలింగు అనంతరం బ్యాలెట్ బాక్యులు, సామగ్రిని జాగ్రత్తంగా సీలు చేసి జివియంసి హైస్కూలు నందు ఏర్పాటుచేసిన రిసెప్షనులో జాగ్రత్తగా అందజేయాలని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ట్రైనింగ్ ప్రోగ్రాం అధికారులు డి.పి.ఆర్.సి. జిల్లా కోర్డినేటరు నాగలక్ష్మి, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు పి.జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు ఎస్.వి.ఎస్.ఎస్. నాయుడు, డిప్యూటీ తహశీల్దారు పి. అరుణ చంద్ర ఎన్నికల నిబంధనలు మరియు పోలింగు విధానం, బ్యాలెట్ బాక్సులు నిర్వహణపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికలు విధులు కేటాయించబడ్డ 12 మంది సెక్టారు అధికారులు, 58 మంది ప్రిసైడింగ్ , సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 76 మంది యితర పోలింగు సిబ్బంది పాల్గొన్నారు.

# పోతురాజు బాబు ఉత్సవాలకు రద్దీ ఎక్కువైతే ద్విచక్ర వాహనాలను కూడా అనుమతించం -అనకాపల్లి డీఎస్పీ శ్రావణి

రావికమతం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:



మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణపు లోవ పోతురాజు బాబు ఉత్సవాలకు రద్దీ ఎక్కువైతే ద్విచక్ర వాహనాలు సైతం అనుమతించమని అనకాపల్లి డిఎస్పి శ్రావణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలకు లక్షలాదిమంది తరలి రావడం ఆనవాయితీ అయిన విషయం తెలిసిందే. దొండపూడి నుంచి పోతురాజు బాబు ఆలయం వరకు ప్రస్తుతం ఉన్న రహదారి రద్దీకి తగిన విశాలంగా లేనందున గతంలో ఆర్టీసీ బస్సులు మాత్రమే అనుమతించేవారుమన్నారు. ఆటోలు కార్లు ఇతర వాహనాలను ఈ రహదారిలో అనుమతించని విషయం తెలిసిందే. ఈ ఏడాది కూడా కార్లు ఆటోలు వెన్ లు అనుమతించమన్నారు. ఆర్టీసీ బస్సులు ద్వారా మాత్రమే ఆలయానికి చేరుకోవాలని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.. రద్దీ ఎక్కువ అయిన ఎడల ద్విచక్ర వాహనాలను సైతం అనుమతించమని తెలిపారు ఈ అసౌకర్యానికి భక్తులు సహకరించాలని ఆమె కోరారు.

# మహాశివరాత్రి సందర్బంగా భక్తులు కోసం

## -దారమఠం కళ్యాణపులోవ,కు ప్రత్యేక బస్సులు

గొలుగొండ మండలం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 25 సాయంత్రం నుంచి 27 సాయంత్రం వరకు కళ్యాణపులోవ, దారమట్టం పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు నర్సీపట్నం డిపో మేనేజర్ ఎంఎస్.ధీరజ్ ఆదివారం తెలిపారు. ఈ రెండు పుణ్య క్షేత్రాలకు మొత్తం 50 బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక బస్సులకు ఇటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయమన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఎలక్షన్ జరిగే కేంద్రాల్లో రెండు రోజులు సెలవు ప్రకటించిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:

శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం నియోజకవర్గంలో శాసనమండలి ద్వైవార్షిక ఉపాధ్యాయ ఎన్నికల సంధర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థలలో పనిచేస్తూ జిల్లాలో ఓటర్లుగా నమోదు చేసుకున్న ఉపాద్యాయులకు పోలింగ్ రోజున 27న తేదీన ప్రత్యేక క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ తెలిపారు. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర విద్యా సంస్థల యాజమాన్యాలకు సోమవారం ఆదేశాలు జారీ చేసారు. అదేవిధంగా జిల్లాలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం ఏర్పాటుచేసిన అనకాపల్లి, జివిఎంసి హైస్కూలు మరియు జిల్లాలో పోలింగు కేంద్రాలు ఏర్పాటుచేసిన కళాశాలలు/పాఠశాలలకు ఈనెల తేదీలు 26,27 రెండు రోజులు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు.

# మిస్సింగ్ సిటిజన్ సర్వే త్వరతగతిన పూర్తి చేయాలి.

## -మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు.




పలాస,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్.

మిస్సింగ్ సిటిజన్ సర్వేను త్వరతగతిన పూర్తి చేయాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమీషనర్ ఎన్.రామారావు సచివాలయ సిబ్బందికి ఆదేశించారు.ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది,ఎనర్జీ కార్యదర్శులుతో సోమవారం సమావేశం నిర్వహించారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఏ శాఖలో కూడా వ్యక్తులుగా రికార్డులలో నమోదు కాని వారిని గుర్తించి వారిని రికార్డులలో పొందుపరచాలని అన్నారు.ఈ మేరకు విద్యుత్ శాఖ పరిధిలో పలువురు మీటర్లు తీసుకున్నవారు ఉన్నప్పటికీ నేడు ఆయా ప్రాంతాలలో వారు ఉన్నారా లేదా,లేకుంటే ఎక్కడ ఉన్నారు అనే విషయాలను ఇంటింట సర్వే నిర్వహించి వారికి ఈ.కె.వై.ఎస్ చేయించి వ్యక్తులుగా నమోదు చేసే పక్రియ రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నేపద్యంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ,మండల పరిధిలో కూడా త్వరతగతిన పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ కె.వసంతకుమార్,విద్యుత్ శాఖ డిఇ డి.యజ్ఞేశ్వరరావు,పలాస,కాశీబుగ్గ ఎఇలు వివేకానంద,నాగభూషణరావు,సచివాలయ సిబ్బంది,ఎనర్జీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీ దుర్గాలమ్మ దీపోత్సవం





విశాఖపట్నం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ .

పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి మరియు వార్షిక జాతరలో భాగంగా సోమవారం సాయంత్రం నేత్రపర్వంగా దీపాలంకరణ జరిగింది.మహిళలు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొని దీపాలు వెలిగించి శ్రీ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు.శ్రీ అమ్మవారు సోమవారం కూడా సౌభాగ్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైల శేఖర్ బాబు పర్యవేక్షణలో ఈ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.మంగళవారం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి తొలేళ్ళ ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం ఐదు గంటల నుండి కుంకుమార్చనలు, దర్శనాలు ఉంటాయి. శూలాల పండుగ,అగ్నిగుండాల తొక్కే కార్యక్రమం జరుగుతుంది. రాత్రి 12 గంటలకు శ్రీ అమ్మవారి నేత్రోత్సవం, తొలిపూజను వైభవంగా నిర్వహిస్తారు. 27న శ్రీ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు.భక్తులు ఘటాలతో వచ్చి మొక్కుబడులు చెల్లించుకుంటారు. మార్చి 6న నిర్వహిస్తున్న మారువారం పండుగతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైల శేఖర్ బాబు తెలిపారు.

## ఎన్నికల విధులపై అవగాహన తప్పనిసరి

### -శిక్షణ కార్యక్రమంలో పీఓ,ఏపీఓలకు డీఆర్ఓ ఉద్బోధ




పార్వతీపురం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :

ఈ నెల 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికలపై తప్పనిసరిగా పూర్తి అవగాహన ఉండాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత పీఓ, ఏపీఓలకు ఉద్బోధించారు. ప్రీసీడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రీసీడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణ కార్యక్రమం డీఆర్ఓ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలోజరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియపై పీఓలు, ఏపీఓలు శిక్షణ తరగతులను చక్కగా అన్వయించుకుని, ఎన్నికల విధులను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని అన్నారు. గతంలో చేసిన విధులేనని నిర్లక్ష్యధోరణి పనికి రాదని, ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు, నిబంధనల మేరకు నడుచుకోవాలని పేర్కొన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఈ ప్రక్రియలో సంయమనం పాటిస్తూ, సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గం.ల నుంచి సాయంత్రం 4.00 గం.ల వరకు పోలింగ్ జరగనుందని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. పోలింగ్ ముందు రోజు మహాశివరాత్రి అయినప్పటికీ, ఆ రోజు ఉదయం 8.00గం.లకు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని ఆమె సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రిని చెక్ లిస్ట్ లో పొందుపరచిన మేరకు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ అనంతరం తమ బృందంతో కలిసి నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, సూచనలను పాటిస్తూ బాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. చిన్న తప్పిదానికి తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వర్తించాలని హితవు పలికారు

## ప్రభుత్వ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్




మునగపాక ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్

మండల కేంద్రమైన మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అన్ని ప్రభుత్వ శాఖ, సచివాలయ సిబ్బందితో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సమావేశంలో మండల తహసీల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈఓఆర్డి ఎం సోమరాజు పాల్గొన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో, వచ్చిన దరఖాస్తులు, రెవెన్యూ సంస్థలో వచ్చిన దరఖాస్తులు, త్వరగా పూర్తి చేయాలని అన్నారు, పెన్షన్ మంజూరు పంపిణీ విషయంలో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజాధికార సర్వే, చిన్న తరహా, కుటీర పరిశ్రమ, వ్యాపార సంస్థలలో సర్వేలు త్వరగా పూర్తి చేయాలని, భూ ఆధార్, రీ సర్వే, అన్ని సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు

## ధీర వనిత కామ్రేడ్ జయమ్మ.

### -బొడ్డపాడు లో ఘనంగా 5 వ వర్ధంతి. - న్యూడెమోక్రసీ పార్టీ ఘన నివాళి.




పలాస ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్.

ధీర వనిత కామ్రేడ్ జయమ్మ 5 వ వర్ధంతి పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో సోమవారం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటంలో తన బాల్యం నుంచే సాహసమై కదిలిన వీర యోధురాలు,విప్లవమే ఆశగా,శ్వాసగా కడదాకా జీవించిన సాయుధ ధీరురాలు కామ్రేడ్ జయక్క అమరత్వం (2020 ఫిబ్రవరి 24న) చెంది ఐదేళ్ళు కావస్తుందని అన్నారు.పోరాట యోధులు తిరుగాడిన సోంపేట దరి లక్కవరంలో ఆనాటి పోరాట కెరటం కామ్రేడ్ శృంగవరపు నరసింహులు తనయగా.... పోరుగడ్డ బొడ్డపాడులో పుట్టిన పోరు బిడ్డ కామ్రేడ్ పోతనపల్లి అప్పలస్వామి ( కుమారన్న ) జీవిత సహచరిగా మాత్రమే పరిమితం కాకుండా ఆదివాసీ ఆకాంక్షల దారిదీపమై... ఉద్దానం ఉద్యమాలకు దిక్సూచిలా కదలబారిన యుద్ధనారిలా వీరోచిత పోరాట ధారలా శ్రీకాకుళ సాయుధ సమరంలో కామ్రేడ్ జయమ్మగా చరిత్రలో నిలిచారని ఆమెను కొనియాడారు. కామ్రేడ్ జయక్క జీవించిన 68 యేళ్ళ కాలంలో 52 సంవత్సరాలు విప్లవోద్యమంలోనే కొనసాగారని,అనేకమంది రణరంగ శూరులు, విప్లవ కమ్యూనిస్టు నేతల నేతృత్వంలో సాగిన పోరాటాలు ఈనేలలో... పోరాట చలనశీలతను నేటికీ రగిలిస్తూనే ఉన్నాయని అన్నారు.కామ్రేడ్ జయమ్మ ఈ పోరాటాల్లో.... మమేకమై విప్లవ శక్తులకు ప్రేరణగా నిలిచారని అన్నారు.అనారోగ్యం ఆమెను వెంటాడుతున్నా సోంపేట,కాకరాపల్లి థర్మల్ వ్యతిరేక పోరాటాల్లో చురుకైన పాత్రను పోషించారని అన్నారు.ఉద్దానం వర్తమాన సంఘర్షణల్లో విప్లవ గొంతై నిలిచారని,పోరాడే యువతకు ప్రేరణ అయ్యారని,మన దేశంలోని అర్ధవలస-అర్ధభూస్వామ్య వ్యవస్థను రద్దు చేసి,దోపిడీ పీడనలు లేని నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి వేలాదిమంది వీరులు వ్యవసాయక విప్లవ కర్తవ్యంలో భాగంగా తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసి ప్రజల కోసమే తుది శ్వాస వరకూ నిలబడ్డారని వారు నెలకొల్పిన విప్లవ సాంప్రదాయాలు,విలువలు,త్యాగాలు, నిబద్ధత మనకు విప్లవాదర్శ స్ఫూర్తినందిస్తున్నాయని,రక్తసిక్తమైన వారి విప్లవ మార్గంలో పయనించి,నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తిచేసి,ఆ క్రమంలోనే సోషలిస్టు,కమ్యూనిస్టు వ్యవస్థలను నెలకొల్పడానికి ప్రతినబూనుదామని,భూస్వామ్య, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలలో అమరులైన వీరులందరికీ అరుణారుణ జోహార్లు అర్పిస్తూ భారత విప్లవోద్యమ వేగుచుక్కలుగా నిలిచిన మూడు వందల అరవైకిపైగా శ్రీకాకుళ అమరవీరులందరినీ ఈ సందర్భంగా విప్లవ నివాళులుతో స్మరించుకుందాం అని అన్నారు.కామ్రేడ్ జయమ్మ 5వ వర్ధంతి సందర్భంగా సి.పి.ఐ (యం.యల్) న్యూ డెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో స్మారక సభను నిర్వహించారు.సి.పి.ఐ (ఎం.ఎల్ ) న్యూ డెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటి జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షతన సాగిన సంతాప సభలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వంకల మాధవరావు,పలు ప్రజా సంఘాల నాయకులు గొరకల బాలకృష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.కృష్ణవేణి ప్రగతిశీల మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, హేమక్క ,జానకమ్మ ,గీత,జె.వీరాస్వామి, పాపయ్య, ఉత్తరాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కుత్తుం వినోద్ ఉత్తరాంధ్ర మహిళా సంఘం అధ్యక్షులు పోతనపల్లి నాగమణి, సార జగన్, అరుణోదయ రామారావు తదితరులు పాల్గొని మాట్లాడుతూ జయమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

## జిల్లా రాజకీయాల్లో అడుగుపెట్టిన యువనేత.

### -జిల్లా వైసిపి ఐ.టీ వింగ్ అధ్యక్షులుగా సాయి కిరణ్.

అనకాపల్లి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:



జిల్లా రాజకీయాల్లో అడుగుపెట్టిన యువనేత, జిల్లా వైసిపి ఐ.టీ వింగ్ అధ్యక్షులుగా కుంచంగి గ్రామానికి చెందిన పీ వీ ఎస్ దొర (సాయి కిరణ్) నియమితులయ్యారు. అనకాపల్లిలో ఈ పేరుకి పరిచయం అక్కర్లేదు. వైసీపీలో సమర్థమైన యువ నేతగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం రెండు దశాబ్దాలుగా ఆయన కుటుంబం రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. పెదనాన్న పల్లేల శివ సత్యం దొర హేమగిరి సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ గాను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాను, కుంచంగి సిగ్మెంట్ ఎం.పీటీ.సీ, జిల్లా ప్రధాన కార్యదర్శి వంటి పదవులు చేసి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన సోదరుడి కుమారుడే ఈ పల్లేల సాయి కిరణ్. వైఎస్ఆర్సీపీ ఆరంభం నుండి ఆయన వెనకే చురుగ్గా వ్యవహరిస్తున్నారు. 2021లో కుంచంగి సర్పంచ్, ఎంపీటీసీ గెలుపునకు తనదైన మార్క్ రాజకీయం చేశారు. తన నాయకత్వాన్ని గుర్తించిన గుడివాడ అమర్నాథ్, బూత్ కన్వీనర్ గా, సచివాలయ కన్వీనర్ గా నియమించారు, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరిస్తూ అన్ని కార్యక్రమాల్ని విజయవంతం చేయడం గుర్తించి అనకాపల్లి యువజన విభాగ అధ్యక్షులుగా నియమించారు. యూత్ లో మంచి క్రేజ్ సంపాదించి 2024 ఎన్నికల్లో మలసాల భరత్ కుమార్ వెనుక చురుకుగా వ్యవహరించారు. మలసాల భరత్ కుమార్ ఆశీస్సులతో నూతనంగా అనకాపల్లి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐ.టీ వింగ్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు, అమూల్ డైరీ మేనేజర్ గా పని చేసిన అనుభవం జిల్లాలో అనేక గ్రామాల్లో రైతులతో ఉన్న అనుబంధం పార్టీకి మైలేజ్ ఇచ్చే అంశంగా ఆయన సన్నిహితులు చెబుతున్న మాట.

## అగ్రిగోల్డ్ బాధితులు సమస్యలు పరిష్కరించాలి




పార్వతీపురం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :

అగ్రిగోల్డ్ కస్టమర్స్ %ఽ% ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవి నాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆర్వీఎస్ కుమార్, నాయకులు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేసి అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం 8 రాష్ట్రాలలోని 32 లక్షలమంది నుండి పలు స్కీముల పేరుతో ప్రత్యక్షంగా రూ.6,380 కోట్లను డిపాజిట్ల రూపంలో సేకరించిందని, మన రాష్ట్రంలో 19.52 లక్షలమంది నుండి రూ.3,986 కోట్లను సమీకరించింది. 'పరివార్' స్కీముల పేరుతో మరికొన్ని కోట్లనుసేకరించిందని, కంపెనీ ఛైర్మన్ గా వున్న అవ్వా వెంకట రామారావు, ఆయన సోదరులు కంపెనీ డబ్బును ఒక్కొక్కరు వందల కోట్లు వ్యక్తిగత ఆస్తులుగా కుటుంబ సభ్యుల పేర, బినామీల పేరున దాచుకుని కంపెనీ బోర్డు తిప్పేశారని, కస్టమర్లకు ఏజెంట్లకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, కంపెనీ ఆర్థిక నేరాలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు గత పాలనా సమయంలో వారి పరిశీలనలోకి వచ్చిన అంశాలేనని కలెక్టర్ కు వివరించారు. సమర్థ అధికారుల బృందంతో ప్రత్యేక కమిటీ (ఎస్పివి)ని ఏర్పాటుచేసి బాధితుల సమస్యల పరిష్కారానికి కాలపరిమితితో కూడిన కార్యాచరణను అప్పగించాలని, తగిన సిబ్బందిని, ప్రత్యేక కార్యాలయాన్ని ఇవ్వాలని, బినామీ ఆస్తులను, కుటుంబ సభ్యుల పేర వున్న ఆస్తులను జప్తు చేయించాలని, అగ్రిగోల్డ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటుచెయ్యాలని, ప్రస్తుతం వున్న పిపి లను మార్చాలని, జప్తు చేసిన ఆస్తులన్నింటిని కోర్టులో ఆబ్సెల్యూట్ చేయించాలని, జప్తు చేసిన ఆస్తుల రక్షణ బాధ్యతను సిఐడి చీఫ్ పర్యవేక్షణలో మండల రెవెన్యూ, పోలీసు అధికారులకు అప్పగించి కాపాడాలని, పలు సంస్థల నుండి వస్తున్న ఆదాయాన్ని కోర్టులో లేక ఎస్పివికి జమచేయించాలని యాజమాన్యం దోచుకున్న ఆస్తులను రికవరీ చేయించాలని, లక్షలోపు డిపాజిట్ చేసిన చిన్న పొదుపుదారులకు తక్షణ చెల్లింపులకు తగిన ఏర్పాట్లుచేసి మరో డిపాజిట్ దారుడు బలికాకుండా ఆదుకోవాలని కోరారు. ఆత్మహత్యలకు, గుండెపోట్లకు, మానసికంగా క్రుంగిపోయి అసహజ మరణాలకు గురయ్యారని, వారి కుటుంబాలు తీవ్రమైనటువంటి ఇబ్బందులలో వున్నారని, అనేక బాధిత కుటుంబాలలో తీవ్ర అనారోగ్య సమస్యలు, పిల్లలకు చదువులకు, వైద్య ఖర్చులకు కూడా డబ్బులులేక దీనమైన స్థితిలో వున్నారని, కొన్ని కొన్ని జిల్లాలలో కంపెనీకున్న ఆస్తులను స్థానికంగా రౌడీయిజం చెలాయించేవారు, పెద్దల పేర్లు చెప్పుకుని దోపిడీలకు పాల్పడేవారు అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను కొల్లగొడుతున్నారని ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, పార్వతీపురం, విజయనగరం, విశాఖ లాంటిచోట్ల జప్తు చేయబడిన ఆస్తులు కూడా సురక్షితంగా లేని పరిస్థితుల్లో వున్నాయని తెలిపారు. మన జిల్లాలోని బాధితుల స్థితిగతులపై తమరు విచారించి సత్వర న్యాయంజరుగుటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నామని మా అభ్యర్థనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్ళి, మాకు సత్వర న్యాయం చేకూర్చవలసిందిగా కోరుచున్నామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు నాయకులు పాల్గొన్నారు.

## మండల బిజెపి అధ్యక్షురాలుగా తమటపు నాగమణి అధికారిక ప్రకటన

పద్మనాభం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :




భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండలం శాఖ అధ్యక్షురాలుగా తమటపు నాగమణిని నియమిస్తూ విశాఖపట్నం జిల్లా బిజెపి అధ్యక్షులు మంతెన మురళి నాగ పరశురామరాజు సోమవారం అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పద్మనాభం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్థానిక పత్రిక విలేకరులతో బిజెపి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర బిజెపి వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల 20న పద్మనాభం మండల కార్యకర్తల సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్షులు పరశురామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మండల అధ్యక్షురాలుగా తమటపు నాగమణిని ప్రకటించినప్పటికీ ఈనెల 24న అధికారికంగా నియామక పత్రాన్ని అందజేసినట్టు తెలియజేశారు. ఇదిలా ఉండగా పద్మనాభం మండల బిజెపి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తమటపు నాగమణి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ ఎదుగుదలకు, అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అలాగే మండల బిజెపి పూర్తిస్థాయి పదాధికారుల కమిటీని, యువ మోర్చా, మహిళా మోర్చా, కిసాన్ మోర్చా, దళిత మోర్చా, కిసాన్ మోర్చా, బూత్ స్థాయి కమిటీలను నియమించి, అందరి సమన్వయంతో పద్మనాభం మండలంలో భారతీయ జనతా పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురామరాజు సమక్షంలో కొవ్వాడ, పెంట, అనంతవరం, అయినాడ, రెడ్డిపల్లి చిన్నాపురం, పాండ్రంగి, రేవిడి పంచాయితీ ల నుంచి వివిధ పార్టీల నుంచి భారతీయ జనతా పార్టీలో అధిక సంఖ్యలో యువకులు, మహిళలు చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, నియోజకవర్గ నాయకులు కైలాస్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పి వి ప్రసాదరావు పట్నాయక్, ఆనందపురం మండల అధ్యక్షులు పిల్లా విజయ, అనిల్, పద్మనాభం మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సిరిపురపు వెంకట్రావు,మత్స సోమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పాలూరి కృష్ణారావు, మండల బిజెపి నాయకులు కలగర్ల పేర్రాజు, కడితి ఈశ్వరరావు,జొన్నాడ గౌరీ అప్పారావు, కళింగపటపు అప్పన్న, తివనాని ఎల్లయ్య, సిరికి మోహన్, కంటుబోతు సత్యవతి, పెంట పంచాయితీ గుండం చెరువు నీటి సంఘం ఉపాధ్యక్షులు కొల్లి హేమ,తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబికా అమ్మవారి పండగను రాష్ట్ర పండుగగా గుర్తించాలి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్

ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి జాతర ని రాష్ట్ర పండగగా ప్రకటించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి, అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ .



# వంశధార డిగ్రీ విద్యార్థినులకు సంతూర్ స్కాలర్ షిప్



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోగల వంశధార విద్యాసంస్థలలో ప్రథమ సంవత్సరం డిగ్రీ చదువుతున్న ఇద్దరు విద్యార్థినులకు ఏడాదికి రూ. 24 వేలు చొప్పున సంతూర్ స్కాలర్షిప్ పొందినట్లు వంశధార విద్యాసంస్థల వ్యవస్థాపకులు చింతాడ అనురుద్రుడు సోమవారం తెలియజేసారు. అర్హత గలిగిన ఇద్దరు విద్యార్థునులకు దరఖాస్తు చేయగా ఇద్దరికీ సంతూర్ స్కాలర్షిప్ రూ. 24 వేలు చొప్పున మొత్తం రూ. 48 వేలు వచ్చిందన్నారు. డిగ్రీ కోర్సులో ప్రవేశం పొంది, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు ఈ స్కాలర్షిప్ ఏంతో ఉపయోగకరమని అనురుద్రుడు అన్నారు. ఈ సందర్భంగా సంతూర్ సంస్థకు కృత్జతలు తెలుపుతూ, సంతూర్ స్కాలర్షిప్ పొందిన ముద్దాడ యమున, కొన్ని శ్రావణిలకు ఆయన అభినందనలు తెలిపారు. రానున్న ఏడాదిలో మా విద్యాసంస్థలలో చేరిన విద్యార్థులకు అర్హతను అనుసరించి సంతూర్, ఎల్ . ఐ.సి, టి.సి.ఎస్ స్కాలర్ షిప్‌లకు దరఖాస్తూ చేయించి వాటిని పొందేవిధంగా తమవంతు కృషి చేస్తామన్నారు. స్కాలర్షిప్ సాధించిన ముద్దాడ యమున, కొన్ని శ్రావణి లకు వంశధార విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. చింతాడ వరుణ్‌తో పాటుగా కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# మహా శివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** మహా శివరాత్రి పర్వదినాన సుప్రసిద్ధ శైవ క్షేత్రాలకు తరలి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దేవాదాయ,ధర్మాదాయ శాఖాధికారులను సోమవారం ఆదేశించారు. ఈ నెల 26 నిర్వహించే మహా శివరాత్రి మహెూత్సవాలకు జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా వేలాదిగా రావివలస ఎండల మల్లికార్జున స్వామి దర్శనానికి విచ్చేస్తారని, అలానే మరో ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ ముఖలింగం, ఉమారుద్ర కోటేశ్వర ఆలయానికి (శ్రీకాకుళం నగరం) వస్తారని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల ఏర్పాట్లు, భద్రతా చర్యలు కట్టు దిట్టం చేయాలని అన్నారు. ముఖ్యంగా ఎండ తీవ్రత ను దృష్టిలో ఉంచుకుని తాగు నీరు, మజ్జిగ అందించాలని, ఏర్పాట్లలో ఎక్కడా ఏ లోటూ రాకుండా చూడాలని సూచించారు. పోలీసు యంత్రాంగం అప్రమత్తమై భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. స్వామి దర్శనం శీఘ్రంగా జరిగే విధంగా, సులభ రీతిలో జరిగే విధంగా ఏర్పాట్లు చేయడంతో పాటే ప్రసాద వితరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# అసెంబ్లీకి అరకులోయ ఎమ్మెల్యే మత్స్యలింగం



**అరకులోయ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డితో కలిసి అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం హాజరయ్యారు.ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈనెల 24వ తేదీ సోమవారం ప్రారంభమైన నేపధ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు ఇక్కడ నుంచి బయలుదేరి విజయవాడకు వెళ్లిన ఎమ్మెల్యే అసెంబ్లీలో తనకు కేటాయించిన సీట్లలో ఆశీనులయ్యారు.అసెంబ్లీ వేదికగా గళం విప్పుతానని నిర్ణయం తీసుకొని వెళ్లిన ఎమ్మెల్యేకు కూటమి ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు దీర్ఘకాలిక సమస్యలపై నిలదీస్తారని ముందుగా భావించిన కూటమి ప్రభుత్వం అడుగడుగున ఆంక్షలతో కక్ష సాధింపుకి దిగిందని,ఈ నేపధ్యంలో నియోజకవర్గం ప్రజల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకు వెళ్లలేక పోయినట్టు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం విలేకరులకు తెలిపారు.

# రఘువర్మరాజును గెలిపించాలంటూ మార్క్ఫెడ్ చైర్మన్ ప్రచారం



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆకలపాటి రఘువర్మరాజును గెలిపిస్తేనే ఉపాధ్యాయుల సమస్యలు తెదేపా కూటమి ప్రభుత్వంలో పరిష్కారం అవుతాయని మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగారు రాజు మండలంలో ఉన్న ఉపాధ్యాయులను కోరారు. తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చిన్న నాయుడు, ప్రసాదరావు, సన్యాసి నాయుడులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల వద్దకు వెళ్లి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తొలి ప్రాధాన్యత ఓటును రఘువర్మరాజుకు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఉపాధ్యాయులను బంగార్రాజు అభ్యర్థించారు. రఘువర్మరాజును గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలను తెదేపా కూటమి ప్రభుత్వం పరిష్కార అవుతాయన్న ఆశాభావాన్ని బంగార్రాజు వ్యక్తం చేశారు.

# వైభవంగా శ్రీ జ్యోతిర్మయి సత్యన్నారాయణ వ్రతం

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లో గల శ్రీ వీరభద్ర స్వామి ఆలయములో మహాశివరాత్రి ఉత్సవాలను వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ సోమవారం ప్రారంభించారు సోమవారం ఏకాదసి సందర్బంగా ఉదయం విఘ్నేశ్వర పూజ హెూమం నిర్వహించగా సాయంత్రం శ్రీ జ్యోతిర్మయి సత్యన్నారాయణ స్వామి వ్రతాన్ని దంపతులచే ప్రత్యేక రంగుల పూలతో వైభవముగా నిర్వహింప జేసారు ఈ సందర్బంగా సత్యన్నారాయణ స్వామి వ్రత మహత్యాన్ని శ్రీ జ్యోతిర్మయి సత్యన్నారాయణ వ్రతం యొక్క ప్రత్యేకతను ఈసీగేయడ చేయడము వలన లభించే శుభ ఫలితాల గూర్చి భక్తులకు తెలియజేసారు 3 గంటల పాటు వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య పూజ నిర్విఘ్నముగా సాగింది ఈ సందర్భంగా శ్రీహరి శర్మ మహా శివరాత్రి విశేషాలను వివరించారు 60 ఏళ్ళు తరువాత వస్తున్నా ఈ శివరాత్రి చాలా ప్రత్యేక మైనధీ అని ఈ శివరాత్రి పూజలలో భక్తులు పాల్గొని మహాశివుణ్ణి ప్రార్థిస్తే మంచి ఫలితాలు కలుగుతాయి అన్నారు ప్రతీ నెల బహుల చతుర్థి నాడు మాస శివరాత్రి వస్తుందని అయితే మాఘమాసము లో వచ్చే శివరాత్రి ని మహాశివరాత్రి అంటారన్నారు ఈ రోజున లింగోద్భవం తో పాటు మాహా శివుడు క్షీరసాగర మదనలో ఉద్భవించిన విషం (హాలాహలం ) ని తాను తన గరళములో దాచి లోకాలను రక్షించిన పర్వదినం సందర్బంగా శివరాత్రి జరుపుకుంటామన్నారు.



# ఇళ్ల బకాయిలు చెల్లించాలి...!

## - మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాధన్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, మేజర్‌న్యూస్ :** వీఎంఆర్‌డీఏ నుంచి కొనుగోలు చేసిన పలు ప్రాంతాల్లోని ఇళ్లకు సంబంధించి పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాధన్ అన్నారు. సోమవారం వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో పరిపాలనా విభాగానికి సంబంధించి ఇదివరలో సంస్థ గొల్లలపాలెం, పెదగంట్యాడ, అనకాపల్లి, బాలాచెరువు, సీతమ్మధార, నెహ్రూనగర్, సాగర్ నగర్, వెంకోజిపాలెం సింహపురి, కనపాక అయ్యాన్నపేట తదితర ప్రాంతాలలో నిర్మించిన గృహ సముదాయాలకు సంబంధించి ఏళ్ళ తరబడి పెండింగ్లో ఉన్న బకాయిలను కొనుగోలుదారులు నుంచి వసూలు చేయాలన్నారు. తదుపరి రిజిస్ట్రేషన్ కూడా చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఇటీవల నిర్వహించిన వేలంలో స్థలాల కొనుగోలు చేసిన వారినుంచి కూడా వాయిదా బకాయిలను వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ విభాగము అధికారులు దూకాణదారుల నుంచి అద్దెలను సకాలంలో వసూలు చేయాలని, కట్టనివారికి తాఖీదులు ఇవ్వాలని సూచించారు. సాంకేతిక విభాగం సమీక్షలో సంస్థకు చెందిన వాణిజ్య సముదాయాలు, పార్కుల్లో నిర్వహణ పనులను ప్రతి ఒక్క పనిని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట మాత్రమే అంచనాలను రూపొందించాలన్నారు. దుకాణాలు అద్దెకు తీసుకున్న వారు వారికి కేటాయించిన స్థలంలో మాత్రమే వ్యాపారం నిర్వహించుకోవాలని ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజినీర్లు రామరాజు, దుర్గా ప్రసాద్, పరిపాలనాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నెల కూడా ఎన్నికల నియమావళిలోనే...!

## - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసేలోపే ఎమ్మెల్యే కోటా ఎన్నికలు

## - ముగియనున్న దువ్వారపు రామారావు ఎమ్మెల్సీ పదవీ కాలం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, మేజర్‌న్యూస్ :** ఈ నెల 27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ముగియనుంది. ఆ ఎన్నిక ఫలితాలు మార్చి 7వ తేదీన వెలువడనున్నాయి. అప్పటి వరకూ ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. ఆ తర్వాత కోడ్ ఎత్తేస్తే పలు అభివృద్ధి పథకాలు, ఉద్యోగ భర్తీ ప్రకటనలు జారీ చేసుకునే వీలుంది. అలాగే వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసుకునేందుకు వీలు కుదురుతుందని అంతా ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ముగియక ముందే అంటే మార్చి 3న మరో నోటిఫికేషన్ రానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. ఏపీలో ఖాళీ కానున్న 5 ఎమ్మెల్సీ స్థానాలకు ప్రకటన జారీ కానుంది. విశాఖకు చెందిన దువ్వారపు రామారావు పదవీ కాలం పూర్తి కానుంది. ఆయన స్థానంలో కొత్త ఎన్నిక రానుంది. ఈ ఎన్నిక నోటిఫికేషన్ మార్చి 3వ తేదీన విడుదలైతే 20వ తేదీన ఎన్నిక నిర్వహించనున్నారు. అదే రోజు ఫలితం వెలువడే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటా ఎన్నికలు కావడంతో ఫలితం వెంటనే తేలిపోయే అవకాశం ఉంది. ఈ ఎన్నికకు మార్చి 10 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్చి 11న నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 13 వరకు గడువు ఇచ్చారు. మార్చి 20న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు కూడా మార్చి 20న పోలింగ్ ముగిశాక సాయంత్రం 5 గంటల నుంచి చేపడతారు. కాగా, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అప్పటి వరకూ జిల్లాల్లో ఎలాంటి అధికారిక కార్యక్రమాలు, ప్రజా ఫిర్యాదులు స్వీకరించరు.

# వాల్తేర్ డీఆర్ఎంగా లలిత్ బోహ్రా బాధ్యతలు స్వీకరణ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, మేజర్‌న్యూస్ :** వాల్తేర్ డీఆర్ఎంగా లలిత్ బోహ్రా సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకూ డీఆర్ఎంగా వ్యవహరించిన మనోజ్ కుమార్ సాహు నుంచీ ఆయన బాధ్యతలను చేపట్టారు. ఇకపై మనోజ్ కుమార్ సాహు అదనపు డీఆర్ఎంగా కొనసాగుతారు. తాజా డీఆర్ఎం లలిత్ బోహ్రా 1998 ఐఆర్‌టీఎస్ బ్యాచ్ అధికారి. ఈయనన రైల్వే ట్రాఫిక్ కమర్షియల్, పాలసీ ఫార్ములేషన్‌లో విస్తృతమైన అనుభవం ఉంది. విశాఖపట్నంలోని వాల్తేర్ డివిజన్ యొక్క కొత్త డివిజనల్ రైల్వే మేనేజర్‌గా చేరక ముందు ఆయన భారత ప్రభుత్వ నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ (ఎన్‌ఐఎస్‌ఈ) డైరెక్టర్ జనరల్ కూడా సేవలందించారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియన్ లిమిటెడ్, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌ల డైరెక్టర్ల బోర్డులో ఆయన ఉన్నారు. రైల్వేలో పనిచేస్తున్నప్పుడు చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా, చీఫ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్‌గా, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా, డిప్యూటీ జనరల్ మేనేజర్ (జనరల్)గా పనిచేశారు. కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా కూడా పని చేశారు. అతిపెద్ద డ్రై పోర్ట్‌ను అంటే ఖతువాస్ టెర్మినల్‌గా, డబుల్ స్టాక్ కంటైనర్ రైళ్లను నడపడంలో కీలక పాత్ర పోషించారు. ఈయన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ముంబాయి నుండి ఎలక్ట్రికల్ ఇంజనీర్, బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పిలానీ నుండి ఎంబీఏ ఫైనాన్స్ చేశారు.

# మండుటెండలో ప్రయాణీకులు ఇక్కట్లు

## - నివగాం ఆర్టీసీ కాంప్లెక్స్ మూసివేసిన కారణంగా ప్రజలు ఇబ్బందులు

## - కాంప్లెక్స్ లీజు రద్దు చేయాలని సిర్ల ప్రసాద్ డిమాండ్



**కొత్తూరు ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ )** కొత్తూరు మండలం నివగాం ఆర్టీసీ కాంప్లెక్స్ లీజు కు ఇవ్వడంవలన మండుటెండలో ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఇచ్చిన లీజురద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు డిమాండ్‌చేశారు. నివగాం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆర్టీసీ అధికార్లు 10 సంవత్సరాలు ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడంతోప్రయాణీకులు మండుటెండలో ఉండాల్సిన దుస్థితిఆర్టీసీ అధికార్లు కల్పించారని సిర్ల తీవ్ర స్థాయి లో దుయ్యబట్టారు. ప్రయాణకుల సంక్షేమం ముఖ్యమాప్రైవేట్ వ్యక్తులు ఆర్టీసీ కి ముఖ్యమా అని సిర్ల ప్రశ్నించారు.ఒడిశా ఆంధ్ర సరిహద్దు లో 1995 లోనిర్మించిన ఆర్టీసీ కాంప్లెక్స్ ను ప్రయానీకుల సంక్షేమంవిస్మరించి ఆర్టీసీ అధికారులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రైవేట్ వ్యక్తులకు దారాదాత్తంచేశారని ఆయన ఆరోపించారు. ఈ విషయం ల ఎమ్మెల్యే జ్యోక్యం కల్పించు కొని లీజు రద్దు కు కృషిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆర్టీసీ అధికార్లులీజు రద్దుకు చర్యలు చేపట్టనట్లయితే ప్రత్యక్షంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రాంబాబు, పూర్ణచంద్ర పట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎలా పోతే మాకేంటి.. అనే తీరులో సర్పంచ్ ప్రవర్తన

**టెక్కలి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** టెక్కలి ప్రజలు ఎలా పోతే మాకేంటి అనే తీరులో సర్పంచ్ ప్రవర్తన టెక్కలి మేజర్ పంచాయతీలో కొన్ని రోజుల నుండి కనిపిస్తుంది. వివరాల్లోకి వెళితే.. టెక్కలి మేజర్ పంచాయతీలో స్థానిక ఎన్టీఆర్ నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా త్రాగునీరు లేక అనేక అవస్థలు పడుతూ దాహపు కేకలు వినిపిస్తున్నాయి. ఎన్టీఆర్ నగర్ కాలనీలో 1 నుండి 9వ లైన్లు వీధి వరకు గత కొన్ని రోజులుగా త్రాగునీరు సమస్య వెంటాడుతూనే వస్తుందని స్థానిక ప్రజలు అంటున్నారు. కొద్ది రోజుల క్రితం అర్ధరాత్రి సమయంలో ఒక వ్యక్తి ట్యాంక్ లో పడి మృతి చెందారని ట్యాంక్ ను శుభ్రం చేస్తున్నారని కొంతమంది గుసగుసలాడడంమే జరిగింది గాని, సమస్య ఎక్కడ బయటకు రాలేదు. కానీ రోజు వస్తున్న త్రాగునీరు రాకపోవడాన్ని కొంతమంది గమనించి, కొన్ని వీధులకు ప్రతిరోజు త్రాగునీరు వస్తుందని కొన్ని వీధులకు మాత్రమే త్రాగడానికి మంచి నీరు రావటం లేదని స్థానిక ప్రజలు గుర్తించారు. ఈ విషయంపై పంచాయతీ అధికారులకు సమాచారం అందించగా వెంటనే సిబ్బందిని పంపించి అక్కడ ఉన్న సమస్యను ఈవో జగన్నాధరావు ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. అయితే కొన్ని పైపులు ద్వారా నీరు చెత్త అడ్డుకొని జామ్ అవడం వలన ఈ సమస్య తలెత్తిందని గమనించారు. వెంటనే తమ సిబ్బందిని పిలిపించి జెసిబి సహాయంతో పైప్ లైన్లు కనెక్షన్లు వద్ద మట్టిని తవ్వి చూశారు. అయితే 4,5,6 వీధులకు సంబంధించి పైప్లైన్లు వద్ద మరమ్మత్తులు చేయించారు. కానీ 7,8,9 వీధులకు మాత్రం త్రాగునీరు అందించాలంటే సుమారుగా 6 నుండి 7 అడుగుల లోతులో ఉన్న పైపును త్రవ్వి చూడాలని ప్రజలకు తెలిపారు. ఈ పని చేయాలంటే అధిక మొత్తంలో సొమ్ము ఖర్చవుతుందని తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా సర్పంచ్ నిధులు విడుదల చేస్తే తప్ప ఈ సమస్యని పరిష్కరించలేమని స్థానిక వీధి ప్రజలకు పంచాయతీ అధికారి జగన్నాధరావు స్పష్టంగా తెలిపారు. ఈ సమస్యను సర్పంచి దృష్టిలో పెట్టామని, ఆమె నిధులు





విడుదల చేస్తే వెంటనే తమ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. నిరుపేదలకు ఉన్న సమస్యలకు ఎప్పటి నీటి సమస్య కూడా తీర్చకపోవడం సరికాదని, సమస్యలపై అసలు స్పందించకపోవడం కూడా సరికాదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లామని అంటున్నారు. ప్రస్తుతం మా ప్రభుత్వం లేదని మేము ఎలాంటి పనులు చేయలేమని సర్పంచ్ చేతులెత్తేసారని స్థానిక వీధివాసులు అంటున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎన్ని ప్రభుత్వాలు మారినా నిరుపేద కుటుంబాలకు మాత్రం త్రాగడానికి మంచినీరు కూడా దొరకకపోవడం చాలా బాధగా ఉందని, ఇలాంటి ప్రదేశాలలో ఈ నాయకులతో ఎలా బ్రతికేదని స్థానిక ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా కొన్ని రోజులుగా వస్తున్న వార్తలకి స్పందించడం లేదని, ఓట్లు అడిగే సమయంలో తప్ప ప్రజల కష్టాలు నాయకులు పట్టించుకోవడంలేదని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ త్రాగునీరు సమస్యను తీర్చాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# రోడ్లు నిర్మాణానికి రూ.3.8 కోట్లు విడుదల

## -ఆమదాలవలస ఎమ్మెల్యే, పి యు సి చైర్మన్ కూన రవికుమార్



**ఆమదాలవలస, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ఆమదాలవలస మండల పరిధిలోని గ్రామాలను కలుపుతూ బి టి రహదారుల నిర్మాణానికి 3.8 కోట్లు రూపాయల నిధులకు పరిపాలన అనుమతులు వచ్చినట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయం నుంచి సోమవారం ప్రకటన విడుదల చేసింది. జిల్లా కలెక్టర్ వారి 28 ఉత్తర్వుల మేరకు ఎం జి ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధుల ద్వారా కొర్లకోట గ్రామం నుంచి జంబో ద్వీపం వరకు బీటీ రహదారి నిర్మాణానికి 1.85 కోట్లు, కొర్లకోట నుంచి ముద్దాడపేట గ్రామం వరకు 1.95 కోట్లు మొత్తం రెండు రోడ్లకు 3.8 కోట్లు నిధులు విడుదల చేస్తూ పరిపాలన ఆమోదం ఆర్ అండ్ బి ద్వారా ఉత్తర్వులు వచ్చినట్లు ఆ ప్రకటనలో వివరించారు. నిర్మాణానికి అనుమతులు అందించిన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఆర్ అండ్ బి మంత్రివర్యులు జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాలకు కలిపే లింకు రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

# రోడ్డు నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ స్వప్నిల్



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 24. మేజర్ న్యూస్ :** మెలియాపుట్టి మండలంలో పెద్ద పద్మాపురం నుంచి సుందరాడ గ్రామం వరకు పాతపట్నం వెళ్లే ఆల్ ఆంధ్ర రోడ్డు మరమతుల పనుల నాణ్యతను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ సోమవారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణానికి మంజూరైన నిధులు, చేపట్టిన పనుల బిల్లుల వివరాలను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. మూడు లేయర్స్ తో బెరమ్స్ ఉండాలన్నారు. 30 శాతం డస్ట్ ఉనాలన్నారు. 20 పాయింట్స్ తారు ఉండేలా అధికారులు చూడాలన్నారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని అధికారులకు, ఆదేశించారు. ఆయనతోపాటు ఎంపీడీవో పీ .నరసింహ ప్రసాద్, తాసిల్దార్ బి.పాపారావు, ఉపాధి ఏపీ ఓ. రవి, ఎస్ఐ . రమేష్ బాబు,ఆర్ అండ్ బి అధికారులు లు తదితరులు పాల్గొన్నారు.

# కాంపౌండ్ వాల్ పరిశీలన

**మెలియాపుట్టి. ఫిబ్రవరి 24. మేజర్ న్యూస్ :** మెలియాపుట్టి మండలం చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ఎంపీడీవో పి నరసింహ ప్రసాద్ సోమవారం



పరిశీలించారు. సమగ్ర శిక్ష పాఠశాల కాంపౌండ్ వాల్ అభివృద్ధి పనులకు 55 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిందన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆయనతోపాటు ఎంఈఓ. ఎస్ దేవేందర్ రావు ఉన్నారు.